అమృతాంజనము
అన్ని
నొప్పులకు
దివ్యౌషధము

ఆంధ్రపత్రిక

DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD. NEWSPAPER REGISTRATION FREE COPY
300730

స్థాపకం : 1939
తంతి : "ARYANIVAS" | ఫోన్ : 23136
గొప్ప కాకోర భవనం.
అతి పైన వసతులు
ఆర్యనివాస్ (రిజర్వ్డ్)
కల్పాదేవి, బొంబాయి - 2.

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 299 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 3-2-1958 Reg. No. M. 1118 4 పుటలు 7 నయాపైసలు

మహర్షి బులుసు సాంబమూర్తి అస్తమయం

దేశంకోసం సర్వస్వమర్పించిన త్యాగమూర్తికి నాయకుల జోహార్లు

సర్వలాంఛనాలతో అంత్యక్రియలు

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

కాకినాడ, ఫిబ్రవరి 2: అవిభక్త మదరాసు రాష్ట్ర శాసనసభ మొట్టమొదటి సభాపతి, ప్రముఖ కాంగ్రెసు నాయకుడు, మహర్షి శ్రీ బులుసు సాంబమూర్తి తమ గృహంలో ఇవాళ్ళ ఉదయం ఆరూపదికి పరమపదించారు. ఆయన ఏకైకపుత్రుడు 1923 లో మరణించారు. ఒక్కగానొక్క కుమార్తె పదిమంది మనుమలూ మనుమరాండ్రూ ఉన్నారు. పరమపదించే నాటికి శ్రీ సాంబమూర్తి వయస్సు 72 సంవత్సరాలు.

సాంబమూర్తిగారు కథ సంవత్సరంగా అస్వస్థులై మంచంలోంచి కదలడంలేదు. జనవరి 27 న పక్షవాతం చూడడానికి ఆయనను తీసుకు వెళ్ళగా అక్కడనే సాంబమూర్తిగారికి అపస్మారకంగా ఇంటికి తీసుకువెళ్లారు; డాక్టర్లువచ్చి ప్రాణవాయువు ఇచ్చారు. అప్పటినుంచీ వళ్ళు తెలియ లేదు. ఇవాళ్ళ ఉదయం ఆరూ పదికి పరమపదించారు. ఈ సంగతి ఊరంతా తెలిసింది.

ప్రస్తుతం ఇక్కడ ఉన్న మంత్రి శ్రీ అళగాని భగవంతరావు, జిల్లా కలెక్టరు శ్రీ ఎ. కృష్ణస్వామి, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ విక్టర్, పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ దంటు భాస్కరరావు, శ్రీ యు. లు. పైడా వెంకట నారాయణ, ముళ్ళపూడి పల్లంరాజు, ఆర్. తిరుపతిరావు, పి. గుర్రాజు, చామర్తి రామసోమయాజులు, తదితర ప్రముఖులు సాంబమూర్తిగారి ఇంటికివెళ్ళి ఆయన భౌతిక దేహాన్ని సందర్శించారు.

అంత్యక్రియలు

శ్రీ సాంబమూర్తి నిర్యాణం పార్టి విషయానికే మంత్రి శ్రీ అళగాని భగవంతరావు తమ మిగతా కార్యక్రమాన్ని రద్దుచేసుకున్నారు. వి. ఆర్. కళాశాల సాంస్కృతికోత్సవాల సందర్భంలో ఈ మధ్య జరుగవలసిన కార్యక్రమం రద్దయినది. కళాశాలనూ, ఇతర సంస్థలనూ మూసివేశారు. అనేకమంది సాంబమూర్తిగారి ఇంటికి వెళ్ళి తమ సాయపనికి పూలదండలు సమర్పించారు.

సరిగా మధ్యాహ్నం పదింపావుకు సాంబమూర్తిగారి భౌతికకాయం ఊరేగింపు ప్రారంభమైనది. మంత్రి శ్రీ భగవంతరావు, కలెక్టరు శ్రీ కృష్ణస్వామి, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ విక్టర్, పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ దంటు భాస్కరరావు, పార్లమెంటు సభ్యుడు శ్రీ పైడా వెంకటనారాయణ, శాసనసభ్యులు శ్రీయుతులు ఎస్. పల్లంరాజు, పి. గుర్రాజు, ఎ. వి. నాగేశ్వరరావు, తిరుపతిరావు, టి. ఎన్. ఎస్. రెడ్డిగారలూ, శ్రీ యు. లు. చామర్తి రామసోమయాజులు, శ్రీవిద్వాన్ లింగరాజు, ప్రభృతి అధికారులూ, అనధికారులూ ఊరేగింపులో పాల్గొన్నారు.

దోవ పొడుగునా అనేకమంది పూలదండలు సమర్పించారు.

స్మశానంలో సాంబమూర్తిగారి కాయానికి గౌరవాభివందనం జరిగింది. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని తరఫున శ్రీ రావు అచ్చయ్యరావు, మంత్రిమండలి తరఫున మంత్రి శ్రీ భగవంతరావు, ప్రభుత్వం తరఫున కలెక్టరు శ్రీ కృష్ణస్వామి, కాకినాడ పౌరులతరఫున పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ దంటు లింగరాజు, శ్రీ పళ్ళంరాజు ప్రభృతులూ పూలదండలను సమర్పించారు.

ఆ తరువాత శ్రీ పళ్ళంరాజు అధ్యక్షతన జరిగినసభలో మంత్రి శ్రీ భగవంతరావు, శ్రీ యు. లు. దంటు భాస్కరరావు, పైడా వెంకటనారాయణ, రావు అచ్చయ్యరావు, కె. లింగరాజు, స్వామి సత్యప్రకాశ్, శ్రీయుతులు ఎస్. అప్పయ్యశాస్త్రి, శర్మ, సూర్యచంద్రరావుగారలు ప్రసంగించారు. (స్వ. వి.)

"త్యాగమూర్తి"

ముఖ్యమంత్రి సంతాపం

హైదరాబాదు, ఫిబ్రవరి 2: శ్రీ సాంబమూర్తి మరణంపట్ల ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇట్లా సంతాపం ప్రకటించారు: "సర్వస్వమూ దేశానికి సమర్పించిన అగ్రశ్రేణినాయకుడు శ్రీ సాంబమూర్తి. ఆయన ధైర్యసాహసాలూ, సహచరులంటే వాత్సల్యం జగద్విదితాలు. ఆయన ఆరోగ్యం కారణంగా కథ పది సంవత్సరాలుగా ఆయన రాజకీయాలలో అంతగా పాల్గొనకపోయినా, మా అందరికీ ఉత్సాహకారకులుగా ఉంటూ వచ్చారు. ఆయన ఆత్మకు శాంతికలుగుగాక! ఆయన కుటుంబానికి ఇదే నా సంతాప సందేశం."

ఆదర్శ సభాపతి అస్తమయం

రాజగోపాలాచారి సంతాపం

మద్రాసు, ఫిబ్రవరి 2: శ్రీ బులుసు సాంబమూర్తి మరణంపట్ల సంతాపాన్ని తెలియజేస్తూ శ్రీ రాజాగోపాలాచారి ఇట్లా ప్రకటించారు: 1937 లో మొట్టమొదటసారి మేము ప్రభుత్వ రంగంలో ప్రవేశించి నప్పుడు శ్రీ సాంబమూర్తి మాకు సభాపతిగా పనిచేశారు. భారతదేశంలో సభాపతులు కందరికీ ఆదర్శ సభాపతిగా ఆయన తేలారు. మొదట్లో ఆయన్ను ఈపదవికి నిర్ణయించి నప్పుడు అంతా అనుమానించారు. ఆయన తుపానులాంటి వాడు. ఈ సభాపతి బాధ్యతలు నిర్వహిస్తాడా అన్నారు. కాని ఆయన బ్రహ్మాండంగా పనిచేశారు. సాటి మహాత్ము స్తికల్గింది.

శ్రీ సాంబమూర్తి ప్రజాస్వామ్యవాది. హృదయం గాంధీ మతస్థుడు. ఖైదులో గూడా ఆయన ఆదర్శఖైదీగా వుండేవాడు. గౌరవం, హుందా, సంయమనం — వున్నందువల్ల, ఆయన ఖైదులో అయినా, బయట అయినా తన బాధ్యతలను తాను చక్కగా నిర్వర్తించే వాడు. ఆయన జన్మఅంతా పన్ను త్రేమించాడు.

ఇప్పుడు పృథివీగులలో ఇంకొకరు తొలగిపోయినట్లయింది. ఆయన ఆత్మ ఆశాంతిలో వుండేది. ఇప్పుడు శాంతిం

(శేష పుట సూచాదుడు)

ఈజిప్ట్, సిరియాలతో అరబ్ రిపబ్లిక్ ఏర్పాటు

ఉభయదేశాలకు ఒకే ప్రభుత్వం, ఒకే సైన్యం, ఒకే అధ్యక్షుడు

కైరో, ఫిబ్రవరి 1: ఈజిప్టు, సిరియాలు నేడు "సంయుక్త అరబ్ రిపబ్లిక్"ను ఏర్పాటు చేసికొన్నాయి. ఈ ఏర్పాటు చేసికొన్న పత్రాలపై ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ నాసర్, సిరియా అధ్యక్షుడు శ్రీ కువాట్లీ సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం ఉభయదేశాలకు ఒకే ప్రభుత్వం, ఒకే అధ్యక్షుడు, ఒకే సైన్యం ఉంటాయి.

ఈ ఒప్పందంపై సంతకాలు ఈజిప్టు మంత్రివర్గం సమావేశమయ్యే ప్రభుత్వ భవనంలో జరిగాయి. 'సంయుక్త రిపబ్లిక్'ను ఏర్పాటు చేసికొంటూ ప్రకటించగానే, భవనం చెలు పలు ఉన్న వేలాది ఈజిప్టుప్రజలు హర్షధ్వానాలు చేశారు. ఈ వార్త వినగానే ఈ ఒప్పందాన్ని సమర్థిస్తూ సిరియా రాజధాని డమాస్కస్ లో వేలాది ప్రజలు ఊరేగింపు జరిపారు. ఈ రిపబ్లిక్‌లో ఇతర అరబ్ రాజ్యాలు ముఖ్యంగా జోర్డాన్, ఇరాక్‌లు చేరగలవన్న ఆశను సిరియా పార్లమెంటు సభాపతి అబ్రం షరా రాసీ వ్యక్తం చేశారు.

ఈజిప్టు, సిరియాలమధ్య ఇజ్రేల్, జోర్డాన్ ఉన్నాయి. ఈ రెండు దేశాలూ ఉన్నుడి సరిహద్దు ఏమీ లేదు. రిపబ్లిక్‌లోని రెండు దేశాలలోను సంపద, శక్తిమాత్రం ఈజిప్టుకే వొచ్చు. ఈజిప్టు వైశాల్యం 386 వేల చదరపు మైళ్లు, జనాభా 28 లక్షలకు పైగా ఉంది. సిరియా విస్తీర్ణం 72 వేల చదరపు మైళ్ళు, జనాభా సుమారు 40 లక్షలు.

ఈ ఒప్పందంపై సంతకాలు భారత కాలమాన ప్రకారం రాత్రి 8.24 గంటలకు జరిగాయి. ఈ ఒప్పందంపై సంతకాలు జరిగినట్లు ఈజిప్టు, సిరియాలలో అన్ని రేడియో స్టేషనులూ ప్రకటించాయి. సంతకాలు జరిగిన భవనం చెలు పలు ఉన్న ప్రజలకు దూరదర్శన యంత్రాలద్వారా ఈ విషయం తెలిపారు. అధ్యక్షులు ఉభయులూ టాపులేని కారులో లక్షలాది ప్రజలమధ్యనుండి ప్రధాన్యత భవనానికివెళ్ళి, చారిత్రాత్మక ప్రకటన చేశారు. విరివెంట ఉభయదేశాల మంత్రివర్గ సభ్యులూ వేరువేరు కార్లలో వచ్చారు. వీరికి ముందు పోలీసు దళం పైరనులతో నడచింది. ఈ ప్రకటన చెలువడిన సమయంలో కైరోలో రేడియో సంగీతాన్ని వినిపిస్తోంది. దాన్ని నిలిపివేసి, "నేడు రిపబ్లిక్ అవతరించింది; దీనితో అరబ్ ప్రజలు తిరిగి తమ గౌరవాన్నీ, ప్రతిష్ఠను గడించుకొన్నారు" అని ప్రకటించింది. రిపబ్లిక్ అవతరణ ప్రకటనను భవనం చెలుపలి ప్రజలకు సిరియా అధ్యక్షుడు శ్రీ కువాట్లీ చదివి వినిపించారని కైరో రేడియో ప్రకటించింది.

నెలరోజులలో ఈజిప్ట్ సిరియాలలో జనవాక్యం

ఈ ఒప్పందంలో ఈ క్రింది విషయాలున్నాయి: (1) ఈజిప్టు, సిరియాలు ఏకమై, "సంయుక్త అరబ్ రిపబ్లిక్" అనే రాజ్యంగా వ్యవహరిస్తాయి. (2) రిపబ్లిక్‌కు అధ్యక్షుడు గల ప్రజాస్వామ్య ప్రభుత్వం వుంటుంది. (3) రిపబ్లిక్‌కు ఒకే ప్రభుత్వం, ఒకే పతాకం, ఒకే సైన్యం, ఒకే అధ్యక్షుడు ఉంటారు. (4) ఈ సమైక్యతికు సంబంధించిన ప్రాథమిక సూత్రాలపై ఈ నెల 21 తేదీన జాతీయ మండలిలో ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ నాసర్ ప్రకటన చేస్తారు. (5) ఈ సమాఖ్యపై 30 రోజులలోగా ఈజిప్టు, సిరియాలలో జనవాక్యం ఏర్పాటు.

అధ్యక్షులు ఉభయులూ సమావేశం కావడానికి ముందు "మా సమైక్యతి అరబ్ విప్లవానికి నాంది. ఈ ఒప్పందంలో అన్ని అరబ్ రాజ్యాలు చేరతాయనే ఆశిస్తున్నాను" అని ఒక ఉన్నత అధికారవర్గం తెలిపింది.

జోర్డాన్ ఇరాక్, సౌదీ సమాఖ్యకు సన్నాహాలు

అమ్మాన్, ఫిబ్రవరి 1: జోర్డాన్, ఇరాక్, సౌదీ అరేబియాల త్రయంలో వే ఒక సమాఖ్యగా ఏర్పడ వచ్చునని ఈ దేశాల అధిపతుల సమావేశం తోడి కాలంలో జరుగవచ్చునని ఇక్కడి రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఫయిజల్ రాజు, సవూదీ రాజులతరఫున జోర్డాన్ ప్రతినిధి వర్గం వెళ్లడంలోని ఆంతర్యం ఇదేనని తెలుస్తోంది.

బాగ్దాద్ మండలి సమావేశానికి వెళ్ళిన జోర్డాన్ మంత్రి సులిమాన్ తేకాన్ జోర్డాన్‌రాజు హుస్సేన్ సందేశాన్ని ఇరాక్ రాజు ఫయిజల్‌కు అందజేశారు. శ్రీ తేకాన్ ఈరోజు ఇక్కడికి తిరిగివచ్చారు. శ్రీ హుస్సేన్‌కు ఇరాక్ రాజు ఈయన ద్వారా సమాధానంకూడా పంపారు. రియాద్‌కు వెళ్ళిన జోర్డాన్ విదేశాంగ మంత్రి సమీర్ రిఫాయ్ విన్న తిరిగివచ్చారు. ఈయన సవూదీరాజుకు జోర్డాన్‌రాజు సందేశాన్ని అందజేసి, దానికిసమాధానం తెచ్చారు.

అరబ్ కూటమికి ప్రమాదమట

పాక్ వర్గాల వ్యాఖ్య

కరాచీ, ఫిబ్రవరి 2: ఈజిప్టు, సిరియాలు కలిసి "సంయుక్త అరబ్ రిపబ్లిక్"ను ఏర్పాటుచేసికొనడం బాగ్దాద్ కూటమికి ప్రమాదకరమనీ, ఈ కూటమిలోని ఒకే ఒక అరబ్ రాజ్యమైన ఇరాక్‌ను ప్రతిఘటించడానికే ఈ రిపబ్లిక్‌ను ఏర్పాటుచేశారనీ పాకిస్థాన్ రాజకీయవర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు. పాకిస్థాన్ ప్రభుత్వమైతే ఎలాంటి వ్యాఖ్యానమూ చేయలేదుకాని ఈజిప్టు, సిరియాలు తటస్థ విధానానికి బలం చేకూర్చుకొని బాగ్దాద్ కూటమిలోని ముస్లిం రాజ్యాలు అనుసరిస్తున్న పాశ్చాత్య రాజ్యాలకు అనుకూల విధానానికి ఎదురుగా నిలబడడమే ఈ సమాఖ్యలో ఉద్దేశమని రాజకీయవర్గాలు భావిస్తున్నాయి. బాగ్దాద్‌లో ఉన్న సుశుణం అలా రష్యాకు మరీ దగ్గర జేరుతున్న సిరియాపై ఈజిప్టు ప్రాబల్యంవల్ల ఆదేశ విధానం చక్కపడడమట.

ప్రధానిలేని ప్రభుత్వం

నేపాల్‌లో రాజు ఏర్పాటు

ఖట్మాండు, ఫిబ్రవరి 1: ప్రధాన మంత్రి అంటూ లేకుండా, నేపాలు రాజు శ్రీ మహేంద్ర ఒక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రభుత్వం దేశంలో ఎన్నికలు జరిగి కాంగ్రెస్ పార్టీ అనులలోకి వచ్చేదాకా అధికారంలో వుంటుంది.

ఈ ప్రభుత్వానికి సలహా ఇవ్వడానికి ఒక సలహాసభ వుంటుంది. దీన్ని గూడా రాజే నియమిస్తాడు. కాంగ్రెస్ పార్లమెంటు ప్రారంభమయ్యేదాకా, ఇది పనిచేస్తుంది. ఈ సభ నిర్ణయాలన్నీ, సలహా మాత్రాలు. వాటిని ప్రభుత్వం ఆమోదించాలని లేదు.

దేశంలో ఎన్నికలు జరిపించేందుకు ప్రస్తుతం ఒక ఎన్నికల సంఘం వుంది. దీన్ని రాజు రద్దుచేస్తున్నాడు. ఒక కమిషన్‌ను వేసి, దానిచేత ముసాయిదా రాజ్యాంగాన్ని తయారు చేయించి, ఇంకో ఎన్నికల సంఘాన్ని దాన్ని అనుసరించి ఏర్పాటు చేస్తారు. అది ఎన్నికలు నడిపిస్తుంది. ఎన్నికలు గూడా ఆ ముసాయిదా రాజ్యాంగం ప్రకారమే జరుగుతాయి.

రాజు ప్రకటనలోని ఈ అంశాలను అన్నింటిని, నేపాల్ కాంగ్రెస్, నేపాలీ జాతీయ కాంగ్రెస్, ప్రజా పరిషత్తులు ఆమోదించినట్లు తెలుస్తోంది. కొత్తగా ఏర్పడే ప్రభుత్వానికి రాజే నాయకుడుగా వుండానికి గూడా వీరు ఆమోదించారు.

ఈ ప్రభుత్వంలో నేపాలీ రాజకీయ పక్షాలకు చెందినవారు, చెందనివారు గూడా వుంటారు. ఈ ప్రభుత్వం చేసే పనులు ఇవి: (1) అభివృద్ధి కార్యక్రమాలను అమలుపరచడం. (2) రాజ్యాంగాన్ని అమలుపరచడంలో సహాయపడటం. (3) రోజువారీ పరిపాలనను నిర్వహించడం. (4) మొదటి ఎన్నికలను జరిపించడం.

"ప్రభుత్వ ఆర్థికస్థితి ఇంకా ఇరకాటంగానే ఉన్నది"

ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డి వివరణ

హైదరాబాదు, ఫిబ్రవరి 2: "రిజర్వుబ్యాంకు నుంచి రు 10 కోట్లకంటే ఎక్కువే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్పు తెచ్చుకొన్నందువల్ల ప్రభుత్వ ఆయవ్యయాలస్థితి ఇంకా ఇరకాటంగానే ఉన్నది. బహుశా ఇంత అప్పు రిజర్వు బ్యాంకునుంచి మరి ఏరాష్ట్రమూ తెచ్చుకొని ఉండదు." అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల చర్చా సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నిన్న అన్నారు.

ఈ చర్చా సమావేశాన్ని సచివాలయోద్యోగులసంఘం ఏర్పాటుచేసింది. శ్రీ గోపాలరెడ్డి ఇట్లా అన్నారు: "అదనంగా తీసుకున్న అప్పును చెల్లించివేయవలసినదిగా రిజర్వుబ్యాంకు కొంతమీద కూర్చున్నది. అందువల్ల మన ఆర్థికస్థితి ఇరకాటంగా ఉన్నది అని అన్నారు."

ఆ తరువాత రాష్ట్ర ఆర్థికస్థితిని శ్రీ గోపాలరెడ్డి వివరించి, ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పటినుంచీ, 1957 ఏప్రిల్ మొదటితేదీవరకూ బడ్జెట్‌లో మొత్తం పదిహేను, పదహారుకోట్ల రూపాయల తరుగుదల ఏర్పడిందనీ, ఈ అప్పుకు బడ్జెట్‌లో రు 60 లక్షలు చెల్లించవలసి వస్తోందనీ తెలిపారు. ఇంకా ఇట్లా అన్నారు:

"ఈ సంవత్సరానికి మనకు కలిగే ఈ యేడు పింఛన్ల బిల్లు రు 3 కోట్లకంటే ఎక్కువే అవుతుంది. ఇది ఇట్లా ఉండగా పన్నులు విధించుకోవడం తేలికపన్నులకూడా ఎక్కువలు ఇవ్వ పన్నులు విధించే అవకాశం కూడా అంతిగా కనిపించడంలేదు. ఎట్లాలనుకొంత ఆదాయం సమకూర్చుకోవడానికాయకర్తలు నేను యత్నించినా, చెప్పుకోతగ్గంత ప్రయోజనమేమీ కనిపించలేదు. ఆర్థిక విచారణ సంఘం సహాయపడి ఉండకపోతే మన స్థితి ఇంకా కటకటగా ఉండేది."

"గతంలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించిన అప్పులను తీర్చివెయ్యాలనికి ప్రభుత్వం కాయకష్టులా యత్నిస్తోంది. నీటితీరువను ఎక్కువచేయడం, భూమిశిస్తు స్థిరీకరణవంటి పన్నులు ఎన్ని విధించినా, అవసరాలకు సరిపోయేటంత డబ్బు సమకూర్చలేకపోతున్నాము. మన ఆర్థికస్థితిని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సహాయం తగ్గింపుకూడా దృష్టిలో పెట్టుకుని మన రాష్ట్రంలో రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రకారం మూడవ సంవత్సరంలో జరగవలసిన పనుల ఖర్చును రు 48 కోట్లకుంచి రు 30 కోట్లకు ప్రణాళికల నిర్వాహక సంఘం తగ్గించింది; ఇంకా రు 12 కోటు-అప్పు తెచ్చుకునే రు 6 కోటులుకూడా కలిసి-రాష్ట్ర ప్రభుత్వం భరించాలి."

"తక్కువ పెంపుతో మన నిలవలేని పథకం ప్రకారం పన్ను సమకూర్చుకోడం ఎంత కష్టమో అనుభవంలో విదితమైనది. అతధికం ప్రకారం పనులు కొనాలని నిర్ణయించిన రు 3 కోట్లూ ఇంకా పనులు కొనవలసి ఉన్నది."

"మన రాష్ట్రంలో అనులలో ఉన్న పెంటూరుబండిపై పన్ను, పొంగు, రిజిస్ట్రేషన్ ఖర్చులూ చాలా ఎక్కువ. భూమి శిస్తుమరుకూడా ఇక ఎక్కువచేసే అవకాశం లేదు."

"తెలంగాణాలో అనులలో ఉన్న పద్ధతి ప్రకారం ఆంధ్రప్రాంతానికి చెందిన ఉద్యోగులుకూడా ప్రభుత్వ జీవిత భీమానిధికి నిధిగా డబ్బు చెల్లించే పద్ధతిని అనులలోకి తెచ్చాము. ప్రస్తుతం నూటికి రు 3 మాత్రమే భీమా చెల్లిస్తున్నారు; దీనిని రు 4 కు పెంచవలసి."

హైదరాబాదు సీమకు నిబంధనలను ఆంధ్రప్రాంతానికి వర్తింపచేసే వ్యవహారాన్ని పరిశీలించి, వీలుగా ఉంటే అట్లాగే వర్తింపచేయిస్తానని శ్రీ గోపాలరెడ్డి చెప్పారు. ప్రభుత్వం నియమించిన ఖర్చుల తగ్గింపు సంఘం తన నివేదికను తయారు చేసిందనీ, కొంత ఖర్చు తగించే అవకాశం ఉన్నట్టు కనిపిస్తోందనీ, అందుకు ఉపయోగపడే మార్గాలను అన్వేషిస్తున్నామనీ ఆర్థికమంత్రి చెప్పారు. ఇంకా ఇట్లా అన్నారు: "ఇప్పటికంటే ఎక్కువ పేతనాలు మీకు ఇవ్వడం ప్రభుత్వానికి ఇష్టం లేదని అనుకుని-సచివాలయానికీ, ప్రభుత్వానికీ మధ్య ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభించవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను."

అత్యవసర పరిస్థితులలో ఉద్యోగులకు సహాయపడేందుకు ఉద్యోగుల ఉమ్మడి నిధిని ఏర్పాటుచేసే ఆలోచనను శ్రీ గోపాలరెడ్డి సమర్థించారు.

ప్రజాశీలలాళ ఉపకార్యదర్శి శ్రీ ఎల్. భక్తవత్సలం, సాధారణ పరిపాలనా నిర్వహణశాఖ సహాయ కార్యదర్శి శ్రీ కె. రామమూర్తి సచివాలయోద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వి. వి. రాఘవరావు మహబూబ్ కళాశాల-ప్రధానాధ్యాపకుడు శ్రీ ఎస్. ఎస్. కోటీశ్వరన్ కూడా ప్రసంగించారు.

సచివాలయోద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. రామమూర్తి స్వాగతం చెప్పారు.

యూరప్‌లో అణు రహిత మండలం

నెహ్రూ సమర్థన

బెల్గ్రేడ్, ఫిబ్రవరి 1: మధ్య యూరప్‌లో అణురాహిత్య మండలాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను ప్రధాని శ్రీ నెహ్రూ సమర్థించినట్లు, తూర్పు జర్మనీ కమ్యూనిస్టు పత్రిక పేర్కొన్నది.

తూర్పు, పశ్చిమ జర్మనీల సమాఖ్యకు యీ అణురాహిత్య మండలంక్రమంగా దోహదం కల్పిస్తుందని శ్రీ నెహ్రూ అభిప్రాయ పడుతున్నట్లు యీ పత్రిక వ్రాసింది.

ఈ రెండు మాతృదేశాలను పశ్చిమ జర్మనీ తిరస్కరించింది.

శ్రీ నెహ్రూతో రహస్య విశేషాలు జరిపిన యూగోస్లేవియా, మొదటి పుటలో ప్రకటిస్తూ, శాంతి యుతంగా జర్మనీ తిరిగి సమైక్యం కావటానికి యీ అణురహితమండలం దారి తీస్తుందని భారత ప్రధాని ఒక ప్రశ్నకు సమాధానం యిచ్చినట్లు యీ పత్రిక పేర్కొన్నది.

"సహాయ సైనిక దళాలు ఐకమత్యానికి చిహ్నాలు"

చదువులకు చెరుపులేకుండా దేశసేవ చేయాలని కృష్ణమీనన్ ఉద్బోధ

హైదరాబాదు, ఫిబ్రవరి 2: నేషనల్ కాడెట్, సహాయ సైనిక దళాలు అనేవి దేశ ఐక్యతను వివరించే రెండు పెద్ద జాతీయోద్యమాలని రక్షణశాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ అన్నారు.

శ్రీ మీనన్ ఇవాళ ఉదయం ఇక్కడికివచ్చి నేషనల్ కాడెట్ కోర్, సహాయ సైనికదళాల సభలో ప్రసంగించారు. సైనికాధిపతి జనరల్ కె. ఎస్. తిమ్మయ్యకూడా వచ్చారు.

శ్రీ మీనన్ ఇట్లా చెప్పారు: "నేషనల్ కాడెట్ కోర్ అనేది సైన్యంలో భాగం కాదు. రక్షణ సైన్యంలో చేరే వాళ్ళను శిక్షణ ఇచ్చే పాఠశాలకూడా కాదు. దేశంలోని యువకులలో ఐక్యతా భావాన్నీ, సేవాదృష్టినీ, కలిసి పని చేసే అలవాటునూ కలిగించడం నేషనల్ కాడెట్ కోర్ ఆశయం. కాడెట్లందరూ కులమతభాషా వివక్షతలను లెక్కచెయ్యకుండా భారతమాత పుత్రులను నేభావాన్ని పెంపొందించుకోవాలి.

"నేషనల్ కాడెట్ కోర్‌పై ధ్యాస కారణంగా పాఠ్యాంశాలను విద్యార్థులు నిర్లక్ష్యం చెయ్యరాదు. పాఠశాలలో పరీక్ష వ్యవహరించని విద్యార్థి మంచి కాడెట్‌గా తయారు కాగలడని నేను అనుకోవడంలేదు."

"పరిమితావకాశాలలోనే నేషనల్ కాడెట్ కోర్‌నూ, సహాయ సైనికదళాలనూ (ఎ. సి. సి.) రాష్ట్రప్రభుత్వం ప్రోత్సహిస్తున్నందుకు అభినందిస్తున్నాను."

ఆ తరువాత విద్యాశాలలో పాల్గొన్న బాలికలు ధరించిన రకరకాల దుస్తులసంగతిని ప్రస్తావించి "అందరూ ఒకేరకం దుస్తులు వేసుకోడానికి, క్రిదరహించాలని నా అభిమతం. ఇటువంటి దుస్తులు ధరించడానికి కాడెట్ల సిరిసంపదలూ, సాంఘిక మర్యాదలూ అటంకం కాకూడదు."

ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ విద్యాశాలలో విజయనుందివందుకు ఆంధ్రప్రదేశ్ నేషనల్ కాడెట్ కోర్ కు జనరల్ తిమ్మయ్య అభినందించారు.

అంతకుముందు విద్యాశాలను జనరల్ తిమ్మయ్య తనిఖీచేశారు.

సికిందరాబాదులో సైనిక విద్యాశాలను చూడడానికి శ్రీ మీనన్ వెళ్ళి వస్తుండ అక్కడచేరిన ప్రజలందరు ఆయనకు ఘన స్వాగతమిచ్చారు.

రరూడిజనిరో, ఫిబ్రవరి 2: రరూడిజనిరో విమానాశ్రయం నించి 62 ప్రయాణికులతో బయలుదేరిన ట్రైలీలు విమానం ఒకటి శనివారంనాడు తగలబడిపోయింది.

పరిశ్రమల నిర్వహణలో కార్మిక భాగస్వామ్యం

సమిష్టి మండలుల ఏర్పాటుకు సూత్రాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కార్మికులు, యజమానులమధ్య సహకారాన్ని పెంపొందించేఅంశంపై రెండు రోజులుగా జరుగుతున్న గోష్ఠి యివాళ ఆఖరైంది. యాజమాన్యంలో కార్మికులు పాల్గొనటానికి వీలుగా, సమిష్టి మండలులను ఏర్పాటు చేయటంకోసం, మూడిరి సూత్రాలను కొన్నిటిని యీ చర్చ రూపొందించింది.

మొత్తంమీద 12 గురికంటే మించకుండా యజమానులు, కార్మికుల ప్రతినిధులు చేరి సమానంగా యీ సమిష్టి మండలిలో ఉండాలని, అవ్వడు యివి సమర్థంగాను, అజమాయిషీ చేయటానికి వీలుగాను పనిచేస్తాయని యీ చర్చాగోష్ఠి నిర్ణయించింది. ఈ మండలి చిన్నది అయినప్పుడు, అరుగురికి తక్కువ కాకుండా యిందులో సభ్యులు ఉండాలన్నారు. ఈసమిష్టి మండలులు చేసే నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా జరగాలని గూడా యీగోష్ఠి స్పష్టం చేసింది. ఒక జాబితాదారుడు కోరిన సమాచారాన్ని సేకరించటానికి యీ మండలికి హక్కు ఉంటుంది. కార్మికుల రక్షణ, సంక్షేమం, మొదలైన విషయాలలో యీ సమిష్టి మండలి అజమాయిషీ చేయటం మాత్రమే కాకుండా, తగు సలహాలయినా పరిపాలనకు సంబంధించిన యితర కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

కార్మికులు, యజమానుల తరఫున వెఖరి లోగడకంటె యిప్పుడు అభివృద్ధి చెందిందంటూ, ఈవిషయంలో ఉభయులకు నిరంతరం శిక్షణ అవసరమని యీగోష్ఠి సూచించింది.

30 సంస్థలచే ప్రయోగం

ఈ సమిష్టి మండలులను ఏర్పాటు చేయటంద్వారా, యిందులోని మంచి, చెడుగులను నిర్ణయించటానికి, 30 పారిశ్రామిక సంస్థలు పిచ్చికంగా ముందుకు వచ్చాయని కేంద్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా చెప్పారు. చట్టం ద్వారా దాదాపు అయిదు వేల సంస్థలచేత యీ మండలులను ఏర్పాటుచేయించటం కంటె యిది ఎక్కువ ప్రోత్సాహకరంగా ఉన్నదని మంత్రి అన్నారు. మహాత్మాగాంధీ ప్రవచించిన సమాధర్మకర్తృత్వలక్ష్య సాధనకు, యీ అంగీకారం ఒక స్వల్ప ఉపక్రమణిక అని శ్రీ నందా తెలియజేశారు. వ్యాపారస్థులను ప్రభుత్వాన్ని ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు యీ సహాధర్మ కర్తృత్వ సిద్ధాంతం చక్కని ప్రత్యుత్తరమని, యింకా యితర ఆర్థిక సమస్యల పరిష్కారానికి గూడా యిది దోహదం కల్పిస్తుందని కేంద్ర మంత్రి చెప్పారు.

ఇచ్చిపుచ్చుకోవాలనే సదభిప్రాయంతో యీ సమిష్టి మండలులను నడిపిస్తామని, ఉభయ ప్రతినిధులు అంగీకారంచేశారు.

రామదాస్ కటారికి నౌకాదళాధిపత్యం

న్యూఢిల్లీ, ఫిబ్ర 2: ప్రస్తుతం భారత నౌకాదళాధిపతిగా ఉన్న వైస్ అడ్మిరల్ సర్ పీఫెన్ కారిల్, ఏప్రిల్ మాసాంతంలో పదవి విరమణ చేసినప్పుడు, పతాక నౌకాధిపతి రియర్ అడ్మిరల్ రామదాస్ కటారి నౌకాదళాధిపతిగా నియమితులౌతారని అధికారరీత్యా యివాళ ప్రకటన జరిగింది.

(శేష పుట సూచాదుడు)

మైసూరు హైకోర్టు శాఖ
సౌత్ కార్డు డివిజన్

కలప వేలం నోటీసు

హూన్సూరుడిపోలో ప్రోగుచేసియున్న సుమారు 1,00,000 ఘ. అడుగుల టేకు, బిటి, హల్దూ, నంది, గుడ్డి, మరియు పలురకములైన అడవి కలపయున్నూ, 5000 టేకు స్థంభాలు; మార్కెట్‌లోని అంపపు మిల్లుపద్ద అనేక పరిమాణములలోను, అనేక జాతులలోనువున్న 5000 ఘ॥ అ॥ కలపతుంటలున్నూ; హైకోర్టు డిపోలలో ప్రోగుచేసియుంచబడియున్న 10,000 ఘ॥అ॥ వివిధజాతికలపయున్ను బహిరంగ వేలములో, హూన్సూరు, నందలి కార్డు టింబరు డిపోవద్ద 1958 ఫిబ్రవరి 18 వ తేది మంగళవారం ఉ॥ 10 గం॥ల నుండి విక్రయింపబడును. అవసరమైనచో మరునటి దినములలోకూడా వేలం జరుపబడును. వివరములకు క్రింది సంతకం దారుకు వ్రాసి తెలిసికొనవచ్చును.

మార్కెల్ డి' సౌజ,
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు,
సౌత్ కార్డు, మర్కారా.

"తెలుగు, హిందీ సాహిత్య పరిషత్తు"

బెజవాడలో ఏర్పాటు

విజయవాడ, జనవరి 29: విజయవాడ హిందీ ప్రేమీమండలి ఆధ్వర్యాన రిపబ్లిక్ దినోత్సవం నాడు శ్రీ 'శ్రీవాత్సవ' అధ్యక్షతన జరిగినసభలో తెలుగు హిందీ సాహిత్యపరిషత్తుకు శ్రీ సి. నారాయణరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. కె. శారదాపుమారి ప్రార్థన చేశారు. సభికులకు శ్రీ పేమూరి రాధాకృష్ణమూర్తి స్వాగతం చెప్పారు. తెలుగు సాహిత్యంలోని విశేషాలను హిందీలో వివరించడమే పరిషత్తు లక్ష్యమని చెప్పారు. అనూయాద్వేషాలకు లోనుకాకుండా యథాశక్తిని సాహిత్యాభ్యున్నతికి కృషి చేయవలసినదిగా శ్రీ నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు.

హిందీలోకి అనువదించదగిన గ్రంథాలను ముందు నిర్ణయించుకోవలసినదిగా శ్రీ "శ్రీవాత్సవ" సూచించారు. డాక్టరు తోలేటి కనకరాజు ప్రసంగించిన తరువాత తెలుగులోనుంచి హిందీలోకి తాము అనువదించిన కొన్ని రచనలను శ్రీ రాచకొండ నరసింహమూర్తి చదివి వినిపించారు. తెలుగు జానపద కథలకు తాముచేసిన హిందీ అనువాదాలను శ్రీ కర్లరాజ శేషగిరిరావు చదివి వినిపించారు.

శ్రీ మునిమాణిక్యం నరసింహారావుగారి "డొంగ-పెద్దమనిషి" అనే కథను తాముచేసిన హిందీ అనువాదాన్ని శ్రీ పేమూరి రాధాకృష్ణమూర్తి చదివారు.

"కర్పూర వసంతరాయలు" కావ్యంనుంచి కొన్ని భాగాలను శ్రీ నారాయణరెడ్డి గానంచేశారు. శ్రీ మూసల పూర్ణచంద్రరావు వందన సమర్పణ చేశారు.

రిచర్డ్‌సన్ క్రుడ్డాస్ సంస్థ అజమాయిషీ

బీమాసంస్థ దరఖాస్తుపై కలకత్తా హైకోర్టు ఉత్తర్వు

కలకత్తా, జనవరి 31: శ్రీ ముంద్రాకు చెందిన రిచర్డ్‌సన్ క్రుడ్డాస్ సంస్థను స్వాధీనం చేసుకొని అజమాయిషీ చేయవలసిందని కోరుతూ జీవితబీమా సంస్థ దాఖలుచేసిన దరఖాస్తుపై, కలకత్తా న్యాయస్థానం తాత్కాలికంగా ఒక ఉత్తరువును జారీచేసింది.

గత డిసెంబర్ తొమ్మిదిన, యీ న్యాయస్థానం ఉత్తరువు ద్వారా నియమితులైన ప్రత్యేకోద్యోగి శ్రీ ధీరేన్ మైత్రాగూడా పైవిధంగా దరఖాస్తు చేశారు.

కొన్నిమరతులకు లోబడి, ఈసంస్థ, స్టేట్ బ్యాంకునుంచి రు. 5 లక్షలు అప్పుచేయటానికి అనుమతిస్తూ న్యాయమూర్తి ఉత్తరువు చేశారు,

తుదివిచారణను ఫిబ్రవరి 11 కు వాయిదా వేశారు.

వాటాల డబ్బు దుర్వినియోగం

కలకత్తా, జనవరి 30: ఫిస్లర్ కంపెనీ తాలూకు 9500 సాధారణ వాటాల డబ్బు 95000 దుర్వినియోగం చేసి, పమ్మక్రద్రోహం నేరం చేశారని, శ్రీ హరిదాస్ ముంద్రాపైనా ఫిస్లర్ కంపెనీ డైరక్టర్లుగా ఉన్న మరో ఐదుగురిపైనా, కలకత్తా చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేట్ కోర్టులో భారతనిధి లిమిటెడ్ తరుపున పిర్యాదు దాఖలు చేశారు.

ఫిబ్రవరి 14 వ తేదీలోగా దర్యాప్తు చేసి తెలపవలసిందని, కలకత్తా పరిశోధకశాఖ డిప్యూటీ కమీషనర్ పిర్యాది దరాఖాస్తును, మేజస్ట్రేటు పంపించారు.

శ్రీ హరిదాస్ ముంద్రా కాశీ తతిమ్మా ఐదుగురు డైరక్టర్లు:—జి. డి. ముంద్రా, ఎం. సి. బాగ్రి, రాందిన్ దాగా, హైరేంద్రనాథ సెన్, ఎల్. ఆర్. జోషి.

పిర్యాదిదు జారీ తన కంపెనీ భారతనిధి లిమిటెడ్ తరుపున ఫిస్లర్ కంపెనీకి చెందిన 12 వేల వాటాలను (వాటాకు 10) భారతనిధి పేరిట రిజిస్ట్రేషనుకు నిరుడు ఏప్రిల్‌లో పంపించాడు. ఆ వాటాలను భారతనిధి పేరిట బదలాయించడానికి అందుకు సంబంధించిన పత్రాలను, వాటాదార్ల ముద్రలతో ఇంకా అవసరమైన కాగితాలనుకూడా ద్రిడుబారి పంపించారు.

ఆ తరువాత పదే పదే అడగా, 2500 వాటాలను, భారతనిధి పేరిట రిజిస్టరుచేసి తిప్పిపంపారు. తతిమా 9500 వాటాలు దుర్వినియోగం చేశారని పిర్యాదు.

ముంద్రాకు సమన్లు

కంపెనీల చట్టంలో కొన్ని నిబంధనలను ఉల్లంఘించారనే నేరంపై, శ్రీ హరిదాసుముంద్రాకు, ఫిస్లర్ విద్యుద్దీపాల కంపెనీ డైరక్టర్లుగా ఉన్న మరో ఆరుగురికి, ఆకంపెనీకి కలకత్తా చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు సమన్లుపంపారు.

హరిదాస్ ముంద్రా కాశీ తతిమ్మా ముద్దాయిలు: ఎస్. డి. ముంద్రా, జి. డి. ముంద్రా, ఎం. సి. బాగ్రి, రామేశ్వర దాగా, జి. కె. మహేశ్వర్, ఎం.ఎల్. సోదాని.

1956 లో ఈ కంపెనీ వార్షిక సర్వసభ్య సమావేశం జరపలేదని 1956 సంవత్సరం తాలూకు జమాఖర్చు లెక్కలను పశ్చిమబెంగాల్ కంపెనీల రిజిస్ట్రారుకు పంపలేదనికూడా వీరిపై ఆరోపణ.

విచారణ ఫిబ్రవరి 18 కు వాయిదా వేశారు.

ఆయుధోత్పత్తిలో పోటీ నివారణ

పథకాల పరిశీలనకు ప్రత్యేక సంఘం

న్యూఢిల్లీ, జనవరి 31: ఆయుధోత్పత్తిలో పోటీని తగ్గించటానికి అనేక ప్రతిపాదనలు జరిగాయి. వీటిని అన్నిటినీ సమగ్రంగా పరిశీలించేందుకుగాను, సమితి కార్యదర్శి ఒక సంఘాన్ని నియమించాలని, అమెరికా డెమోక్రాటిక్ పక్షం నాయకుడు శ్రీ అడ్లాయ్ స్టీవెన్‌సన్ సూచించారు.

మామూలు పౌరులు, శాస్త్రములు తదితర విషయాలు తెలిసిన ప్రముఖులు యీ సంఘంలో సభ్యులుగా ఉంటారని, వీరిని కార్యదర్శి నిర్ణయిస్తారని శ్రీ స్టీవెన్‌సన్ చెప్పారు. ఈ సభ్యులను ఏ ప్రాంతంనుంచియైనా ఎన్నికచేయవచ్చునంటూ, అయితేఅణుశక్తిసాధించిన రాజ్యాలు వీరినిలక్షణాదించాలని, కూడా అమెరికా అధ్యక్షుడు శ్రీ ఫ్రాంక్లిన్ డి. రూజ్వెల్టు స్మారకార్థం ఏర్పాటైన ఒక బిందులో కూర్చొనుటూ శ్రీ స్టీవెన్‌సన్ తెలియజేశారు. శ్రీమతి ఎలియనార్ రూజ్వెల్ట్‌తోపాటు, సమితిలోని రష్యా, యుగోస్లావియా, పాకిస్తాన్, భారతదేశం యింకా యితర దేశాల ప్రతినిధులు యీ సమావేశంలో పాల్గొన్నారు.

వెనుకబడిన దేశాలకు, రష్యా, చైనాలు, వ్యాపారరీత్యా చేస్తున్న సహాయ ప్రచారాలు, సోవియట్ చొదితాస్త్రాల కంటె అత్యంత ప్రమాదకరమని శ్రీ అడ్లాయ్ స్టీవెన్‌సన్ అన్నారు.

ఆసియా, పశ్చిమాసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలోని యీ ప్రాంతాలు అనంతమైన సాధనసామగ్రి ఉన్నాయంటూ, ప్రపంచ పోరాటాన్ని నిర్ణయించి వేయగల సామర్థ్యం వీటికి ఉన్నదన్నారు. 'వారి అవసరమునకు మన అవసరం వారికి ఉన్నది. ఈ దేశాల అభివృద్ధికి సహాయపడటమే మనము పెట్టగల గొప్ప పెట్టుబడి.' అని శ్రీ స్టీవెన్‌సన్ హెచ్చరించారు.

తరువాత భారత దేశాన్ని ప్రస్తావించి, విదేశీ సహాయం తగినంత లభించకపోవటంవల్ల, భారత అభివృద్ధి ప్రణాళికలో యింకా కోత ఉండవచ్చునని ఆసియాలో కీలకస్థానమైన భారతదేశంలో ప్రజాస్వామిక పద్ధతులు విఫలం కావటం అంటూ సంధివిస్తే, అమెరికా కృషి యితరత్రా యింకా ఘోరంగా దెబ్బతింటుందని వీరు స్పష్టంచేశారు.

పాకిస్తాన్ ప్రభుత్వానికి మళ్లీ ఎసరు?

పైవారం రిపబ్లికన్ నాయకుల మంతనాలు

కరాచీ, జనవరి 31: పాకిస్తాన్‌లో శ్రీ ఫిరోజ్ ఖాన్ నూన్ మంత్రివర్గం ఉండటమో పోవటమో, పైవారం జరిగే రిపబ్లికన్ నాయకుల సమావేశంలో తేలిపోతుంది. పశ్చిమ పాకిస్తాన్‌లో సర్దార్ అబ్దుర్ రషీద్ రిపబ్లికన్ మంత్రివర్గ భవిష్యత్తు గూడా యీ సమావేశంలో నిర్ణయం అవుతుంది. శ్రీ నూన్, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఆరు వారాలైంది.

ఈ సమావేశంలో పాలనాపరమైన రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు డా॥ ఖాన్ సాహెబ్, సర్దార్ అబ్దుర్ రషీద్, గవర్నర్ శ్రీ అక్తార్ హుసేన్ రేపు యిక్కడికి రావలసి ఉన్నది. ఇదిలా ఉండగా కనీసం 30 మంది పశ్చిమ పాకిస్తాన్ శాసనసభ్యులకు, రాష్ట్ర ముఖ్యమంత్రిలో విశ్వాసం లేదంటూ, ముస్లిం లీగ్ వర్గాలు ప్రచారం చేస్తున్నారు.

అయితే ముస్లిం లీగ్ సభ్యులు చెప్తున్నట్లు, ముఖ్యమంత్రిలో తమకు విశ్వాసం లేదనే విధంగా ఎలాంటి విజ్ఞాపనను గవర్నర్‌కు పంపలేదని, రిపబ్లికన్ వర్గాలు గట్టిగా వాదిస్తున్నారు. అయితే నాయకులు పైవారం యిక్కడ సమావేశమైనప్పుడు రషీద్ మంత్రివర్గ కార్యకలాపాలను సమీక్షచేయటం జరుగవచ్చునని వీరు అంగీకరిస్తున్నారు. పశ్చిమ పాకిస్తాన్‌ను భాషాప్రయుక్త రాష్ట్రాలుగా విభజించాలన్న సింధు, బాయవ్య సరిహద్దు ప్రాంత సభ్యుల ప్రతిపాదనలపై అభిప్రాయాన్ని వ్యక్తంచేయవలసినదిగా, పాకిస్తాన్ అధ్యక్షుడు మేజర్ జనరల్ ఇస్కందర్ మీర్జా, గవర్నర్ శ్రీ అక్తార్ హుసేన్‌ను కోరవచ్చునని గూడా తెలుస్తున్నది.

కనీసం ఎన్నికలు జరిగేవరకైనా ప్రస్తుత నియోజకవర్గాలను కదిలించకుండేటట్లు, శ్రీ నూన్ ప్రభుత్వాన్ని సమర్థించటానికి అవామీలీగ్ వాగ్దానం చేయటంవల్ల కేంద్రంలో యిప్పటి ప్రభుత్వం కొనసాగేదీలేనిదీ యీ నియోజకవర్గాల సమస్య తేల్చివేస్తుందని భావిస్తున్నారు.

రిపబ్లికన్, అవామీలీగ్ పక్షాలుమధ్య గల సయోధ్యతనం, ముస్లిం లీగ్ విచ్ఛిన్నం చేయగలిగితేమాత్రం, నూన్ ప్రభుత్వానికి ఎసరు తప్పదు.

ఈ సందర్భంలో అవామీలీగ్ నాయకుడు శ్రీ సురావర్దీ విదేశీపర్యటన నను పరిశీలకులు పేర్కొంటున్నారు. ఆరోగ్యం సరిగాలేకపోవటంవల్లనే, వీరు ఫిబ్రవరి 4 వ యారాక్ పర్యటనకు బయలుదేరి వెళ్తున్నారు. బాబాయి ఆరు వారాలపాటు వీరు విదేశాల్లో గడుపుతారు.

శ్రీ సురావర్దీ రుక్కడకలేని తరుణంలో అవామీలీగ్ సభ్యులు కొందరు ప్రభుత్వంలో చేరే అవకాశం ఉందని వీరి అభిప్రాయం.

పాక్‌కు విద్యుచ్ఛక్తి సరఫరా నిలుపుదల

అధికార ప్రకటన

చండీఘర్, జనవరి 31: పంజాబ్‌లోని జోగీంద్రనగర్ జల విద్యుచ్ఛక్తి కేంద్రంనుంచి పశ్చిమ పాకిస్తాన్‌కు విద్యుచ్ఛక్తి సరఫరా నేటి రాత్రి 12 గంటలకు నిలుపుచేయడం జరుగుతుందని ఇక్కడ అధికారిక్యా ప్రకటించారు.

పశ్చిమపాకిస్తాన్, పంజాబ్ రాష్ట్రాల చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్లు పెషావర్‌లో జనవరి 18, 19 తేదీలలో జరిపిన సమావేశానంతరం విద్యుచ్ఛక్తి సరఫరా నిలుపుచేయడానికి నిర్ణయం జరిగినది.

ఇప్పటి రేట్లు మరతుల ప్రకారం పంజాబ్‌నుంచి విద్యుచ్ఛక్తితీసుకొనడం తన ప్రభుత్వానికి లాభదాయకమైన విషయంకాదని, తమ అవసరాలకుకాక లసిన విద్యుచ్ఛక్తి సంపాదించడానికి ఇతర ఏర్పాట్లు చేసుకొనడం జరిగినదని పశ్చిమపాకిస్తాన్ ప్రతినిధి ఆ సమావేశంలో చెప్పారని తెలుస్తున్నది.

భారతదేశ విభజన జరిగినప్పటినుంచి క్రిందటి ఏడాది అక్టోబరు నెల వరకు పంజాబ్‌నుంచి పశ్చిమపాకిస్తాన్‌కుమారు 4,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి తీసుకుంటున్నదని అధికారులు చెప్పారు.

విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో జరుగుతున్న ఆఖరి ఒడంబడిక కాలపరిమితి 1957 అక్టోబరు 31 వ తేదినిముగిసినది. తరువాత విద్యుచ్ఛక్తి సరఫరా 2,000 కిలోవాట్లకు తగ్గించారు.

అన్నిటికంటే అధికంగా ఆకర్షించేది ఆకర్షణీయమైన ధరలు. ఇవి ఎలా సాధ్యమవుతాయి? ఇవి సాధ్యమవుతాయి ఎందుకంటే ఈ కంపెనీ ఎక్కువ అమ్మకాలు జరుపుతుంది. ఎక్కువ అమ్మకాలు జరుపుతుంది ఎందుకంటే ఈ కంపెనీ ఎక్కువ ఆకర్షణీయమైన ధరలు కలిగివుంది. ఎక్కువ ఆకర్షణీయమైన ధరలు కలిగివుంది

అమెరికా ఉపగ్రహ ప్రయోగం

సోవియట్ శాస్త్రజ్ఞుని అభినందన

లండన్, ఫిబ్రవరి 1: అమెరికా మూడవ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపి విజయాన్ని సాధించినందుకు, సోవియట్ ఉపగ్రహాల నిర్మాణంలో ప్రవీణుడైన ప్రొఫెసర్ బగీనడోవ్ ఇవాళ అభినందించాడు. అయితే అమెరికన్ ఉపగ్రహం కక్ష్యా రప్యాపెగా లేనందుకు, రష్యన్‌లు దీనిని చూచేవీలు లేకుండాపోయినందుకు ఆయనవిచారం వెల్లడించారని మాస్కో రేడియో ప్రకటించింది.

సోవియట్ రెండవ స్పుత్నిక్‌ను అంతరిక్షంలోకి విసిరిన రాకెట్ కంటే అమెరికన్ రాకెట్ చాలా తక్కువ శక్తి గలదని రెండవ స్పుత్నిక్ కంటె బరువైన ఉపగ్రహాలను ఆకాశంలోకి పంపడానికి ఇంకా ఎక్కువ శక్తివంతమైన రాకెటను రష్యా తయారు చేసుకునే అవకాశం లేకపోలేదని శ్రీ బ్లగనీడోవ్ అన్నారు.

ఇంకో ఉపగ్రహం

త్వరలోనే ఇంకో ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపించవలసిందిగా సైనికశాఖను అమెరికా ప్రభుత్వం ఆదేశించిందని, సైనికశాఖ వ్యోమాస్త్రాల సంస్థ అధిపతి మేజర్ జనరల్ జాన్ మెడరిస్ చెప్పారు. ఏ తేదీన ప్రయోగించేది రహస్యంగా ఉంచుతారు.

కేప్‌కెనవరాల్‌లోనే ఉపగ్రహాల విషయమై పరిశోధన సాగిస్తున్న అమెరికన్ సైనికశాఖ త్వరలోనే తమ వాన్‌గార్డ్ రాకెట్ ప్రయోగం జరగవచ్చునని సూచించింది. ఈ వాన్‌గార్డ్ రాకెట్‌ను క్రిందిసెంబరులో ప్రయోగించగా, కొద్ది ఎత్తులేని క్రిందపడి పోయింది.

ఇప్పుడు భూప్రదక్షిణం చేస్తున్న అమెరికా ఉపగ్రహ నిర్మాత డా. వర్నర్ వాన్ బ్రాన్, పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, అమెరికన్ సైనికశాఖ త్వరలోనే మరో ఉపగ్రహాన్ని పైకి పంపుతుందని చెప్పారు.

నిన్న అంతరిక్షంలోకి వెళ్ళిన ఉపగ్రహం 118 నిముషాలలో భూప్రదక్షిణం చేసిందనీ, ఇది కొన్ని నెలలపాటు తిరుగుతుందని డా. బ్రాన్ అన్నారు. ఈ ఉపగ్రహం కొన్ని నెలలే గాదు 2½ సంవత్సరాల మొదలు 10 ఏళ్ళదాకా ఆకాశంలో తిరుగుతూనే ఉండవచ్చని మరొకరు చెప్పారు.

అంతరిక్షాన్ని జయించడానికి వేసుకొన్న దీర్ఘకాలిక కార్యక్రమానికి అమెరికన్ ఉపగ్రహం ప్రయోగం నాంది అని డా. వాన్‌బ్రాన్ అన్నారు. అమెరికన్ శాస్త్రజ్ఞుల సాధన సంపత్తి ఎంత త్వరగా లభిస్తే అంత త్వరగా ఇంతకన్నా పెద్ద ప్రయోగాలనే అమెరికన్ శాస్త్రజ్ఞులు చేస్తారని డా. వాన్ బ్రాన్ చెప్పారు.

అమెరికన్ ఉపగ్రహప్రయోగం, అమెరికన్ శాస్త్రజ్ఞులు, పారిశ్రామికవేత్తలు సాయుధబలాల తోడ్పాటుతో, సమిష్టిగా చేసిన కృషి ఫలితమని, అమెరికా రక్షణమంత్రి నీల్ మెక్ ఎల్‌రాయ్ అన్నారు.

స్వేచ్ఛా ప్రియమైన అన్ని రాజ్యాలకు అమెరికా విజయంతో, ఆశియాలో భాగస్వామ్యం ఉందని అమెరికన్ సైనికశాఖ కార్యదర్శి శ్రీ విల్బర్ బర్కర్ అన్నారు.

ఉపగ్రహ సిగ్నల్స్

'1958 ఆల్ఫా' అని పేరు పెట్టబడిన అమెరికన్ ఉపగ్రహంపంపే సిగ్నల్స్ ప్రపంచంలో చాలా చోట్ల వినిపించాయి.

లక్నోలో పోలీస్ రేడియో శాఖలోని రేడియో ఉద్యోగి శ్రీ పి. పి. జోషీ అమెరికన్ ఉపగ్రహం సిగ్నల్స్ తుమ్మెదల ఝంకారంలా ఆరునిముషాల పాటు వినిపించాయని ఈ సిగ్నల్స్‌ను ఆకర్షించేందుకు ప్రత్యేకంగా ఒక సాధనాన్ని నిర్మించడమైందని చెప్పారు.

న్యూఢిల్లీలో, ఈ సిగ్నల్స్ వివరాలనికి ప్రయత్నించారుకాని, ఇంతిమటుకు వినిపించలేదట.

టోకియోలో ఒక రేడియోకేంద్రంలో సిగ్నల్స్ వినిపించునట్లు జపాన్ ప్రభుత్వం ప్రకటించింది. సింగపూర్‌లో, ఈ ఉపగ్రహం కనిపించింది. సిగ్నల్స్‌కూడా వినిపించాయి.

గ్రోమికోతో పోలండ్ విదేశాంగమంత్రి చర్చలు

లండన్, ఫిబ్రవరి 1: మధ్యయూరప్‌లో అణ్వస్త్ర రహిత ప్రాంతం ఏర్పాటు చేయాలని తాము సూచించిన పథకంపై రష్యా విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికోతో పంపదించేందుకు పోలండ్ విదేశాంగమంత్రి శ్రీ రాపాకీ మాస్కో వచ్చారనీ, ఇతర అంతర్జాతీయ సమస్యలపై కూడా చర్చ సాగిందనీ మాస్కో రేడియో ప్రకటించింది. ఈ ప్రాంతంలోని విదేశసైన్యాలను, సాధారణ ఆయుధాలను తగ్గించేందుకు కూడా ఈ పథకం లో అవకాశం ఉన్నదనీ, దీనిని అమలు చేయడానికి చర్చలు జరిపేందుకు పోలండ్, రష్యా ఈ విషయంలో ఆసక్తిగల ఇతర రాజ్యాలు సిద్ధంగా ఉన్నాయనీ ఈ ప్రకటనలో తెలిపారు. ప్రాక్పశ్చిమ రాజ్యాల అధినేతల సమావేశం జరగాలన్న రష్యాసూచనను పోలండ్ సమర్థించినని కూడా పేర్కొన్నారు.

నైజాం స్వంత సైన్యం

హైకోర్టుల దరఖాస్తు నిరాకరణ

హైదరాబాదు, జనవరి 31: న్యాయవాది బసిరెడ్డి ఇవాళ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో క్రిమినల్ ప్రొసీజరుకోడ్ సెక్షన్ 190 (1) (సి) క్రింద హైదరాబాదు నగరంలో లైసెన్సులేని ఆయుధాలతో ఒక సైనికదళంవున్నట్లు ఇచ్చిన భోగట్టాపై చర్యతీసుకొన నిరాకరిస్తూ జిల్లా మాజిస్ట్రేటు వుత్తర్వువిూద స్థానిక న్యాయవాది శ్రీ బి. జి. కేస్కార్ దాఖలు చేసిన పునర్విచారణ దరఖాస్తును త్రోసివేశారు.

నైజాం ఒక సైనికదళాన్ని నిర్వహిస్తున్నట్లు దరఖాస్తుదారుడు మొదటలో 1956 జూను 11 తేదీన సమాచారం అందజేశారు. అందులో పూర్వపుహైదరాబాదు రాష్ట్ర రాజ్ ప్రముఖ్ పైన, కాంగ్రెసు ప్రభుత్వం, ప్రధానమంత్రి, మొదలయిన పెద్దలందరిపైనా దూషణ వుంది. సమాచారంపైన చర్య తీసుకొనుటకు వీలుగా అందులో దూషణ, నిందవున్న భాగాలను తీసివేయవలసిందిగా మాజిస్ట్రేటు శ్రీ బి. శ్రీనివాసరావు దరఖాస్తుదారుని కోరారు. హైదరాబాదులో రాష్ట్ర పోలీసు సమాచారాలో అనుమతిలేని వెయ్యిమందితో సాయుధదళం ఒకటి వుందని సంస్కరించాలని దరఖాస్తులో వుంది. మూడు డివిజనులలో పోలీసు దళానికి పోటీగా పనిచేస్తోంది. అందులో పోలీసు గోల్కొండ పదాతిదళం, మైత్రాం పదాతిదళం అంటూ వున్నాయి. అల్లాంటివి ఏమీ లేవని పోలీసు కమిషనరు మాజిస్ట్రేటుకు తెలియజేశారు. కాని రాజ్ ప్రముఖ్ రాజప్రాసాదానికి కావలి వాండ్రుమాత్రం వున్నారని, పోలీసు వద్దవుండే ఆయుధాలు వారివద్ద లేవనీ, వారి వేషం, పతకాలు భిన్నంగా వుంటాయనీ, ఆచారంగా వస్తున్న నైజాంగారి ఈ పాక్కును గురించి భారత ప్రభుత్వం ఆమోదించి వున్నదనీ తెలియజేశారు. లైసెన్సులేకుండా ఆయుధాలు వున్నమాట నిజమేనని, అది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గురించిన రాజ్ ప్రముఖ్ ప్రత్యేకాధికార మని చెప్పారు.

ఈ నివేదిక ననుసరించి అర్జీమీద దర్యాప్తుకుతీసుకోవలసిన అవసరం లేదని మాజిస్ట్రేటు నిర్ణయించారు.

బసిరెడ్డి పోలీసు నివేదికను బట్టి అర్జీదారుడు ఇచ్చిన సమాచారం స్పష్టంగా రాజ్ ప్రముఖ్‌పై ఫిర్యాదుగా తోస్తుంది. సమాచారం యదార్థమైనా రాజ్యాంగం 361 (2) సూత్రం ద్వారా క్రిమినల్ చర్యలనుండి రాజ్ ప్రముఖ్‌పరక్షణవుంది. రాజ్యాంగరక్షణలను అతిక్రమించి రాజ్ ప్రముఖ్‌పై క్రిమినల్ చర్య తీసుకోవాలనేది అర్జీదారుని అభిప్రాయమే నేది నిస్సందేహం. ఈ పరిస్థితులలో మాజిస్ట్రేటు వుత్తర్వు సరియైనదనీ, అప్రతిహతమైనదనీ న్యాయమూర్తి చెప్పారు.

"పాకిస్తాన్ పతాకం" ఆవిష్కరణ నేరం

ముద్దాయిలు నిర్దోషులని తీర్పు

హైదరాబాదు, ఫిబ్రవరి 1: పాకిస్తాన్ పతాకాన్ని 1954 ఆగస్టు 18 న గణేశ్ బజార్ ఘట్ లో ఆవిష్కరించారని 'హమ్దమ్' అనే ఉర్దూపత్రిక సంపాదకుడు గులామ్ మహమ్మదుద్దీన్; సయ్యద్ ముస్తాఫా క్వాద్రీలపై ఆరోపించిన అభియోగం ఋజువుకాలేదని, వారిద్దరినీ వదలిపెట్టవలసినదిగా నగర మూడవ మండల మేజిస్ట్రేట్ శ్రీ శ్రీనివాసరావు ఆదేశించారు. ఈ నేరం సందర్భంలో ఇదివరకు అయిదుగుర్ని పోలీసులు అరెస్టుచేశారు. వారిలో ముగ్గుర్ని ఇదివరకే వదలిపెట్టారు.

అభియోగం అమూలాగ్రంగా ఉన్నదని తీర్పులో మేజిస్ట్రేట్ అన్నారు. పాకిస్తాన్ జాతీయ పతాకను పోలీసులకు స్వాధీనం చేయవలసినదిగా ఆదేశించారు. ముద్దాయిల తరఫున శ్రీయుతులు అబ్దుల్ ఖైర్ సిద్దీకీ, షమబజ్ హుస్సేన్, మహమ్మద్ షరీఫ్ గారలు వాదించారు.

తోలుబొమ్మల ఆటలో పిల్లలకు ప్రమాదం

బొంబాయిలో దుస్సంఘటన

బొంబాయి, ఫిబ్రవరి 1: భారత్-చైనా స్నేహానుబంధ బృందం వారు ఏర్పాటు చేసిన సాంస్కృతికోత్సవాల సందర్భంలో తోలుబొమ్మల ఆట చూడానికివచ్చిన బడిపిల్లలు దాదాపు 100 మంది, ఇందుకోసం ప్రత్యేకం నిర్మించిన అంచెలు కూలి, క్షతగాత్రులైనారు.

దాదాపు 800 మంది బడిపిల్లలు ఈ తోలుబొమ్మలాట చూడానికి వచ్చారు. ఈ ఆట జరుగుతూవుండగాఅదికూలింది. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రులకు తీసుకుపోయి చేర్చారు. కొంతమందికి అక్కడే ప్రథమ చికిత్స చేశారు.

ఆతర్వాత చైనా-భారత స్నేహానుబంధ సంఘ ప్రతినిధివర్గ నాయకుడు డా॥ సిలింగ్ ఆస్పత్రులకు వెళ్ళి క్షతగాత్రులయిన వారినందరిని మాచి వచ్చారు.

ఐకమత్యం, భద్రతలే అన్నింటికన్నా ముఖ్యం

ప్రజలకు రక్షణ మంత్రి శ్రీకృష్ణమీనన్ విజ్ఞప్తి

కలకత్తా, ఫిబ్రవరి 1:—దేశ ఐకమత్యము, భద్రత తితిమ్మా అన్నింటికన్నా ముఖ్యముగా పరిగణించాలని రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అ. భా. రక్షణ ఉద్యోగుల సమాఖ్య వార్షిక సమావేశంలో శ్రీ మీనన్ ప్రసంగిస్తూ రక్షణ సామగ్రి తయారు చేసే ఫ్యాక్టరీలలో ఉత్పత్తి ఇంకా పెరగాలని అప్పుడే యితరులపై ఆధారపడకుండా స్వాయిమైనంత వరకూ దేశము స్వతంత్రంగా ఉండగలదని అన్నారు.

"విదేశాలనుండి రక్షణ సామగ్రి దిగుమతులను ఆపివేయవచ్చు. దేశంలోనే ఉత్పత్తిని పెంచాలి. కార్మికుల శ్రేయస్సు కోసమే గాక, దేశ రక్షణ కోసం కూడా ఇది అవసరము" అని హెచ్చరించారు.

సహనము, సామరస్యం ఆధారంగా భారతదేశం అవలంబించిన తటస్థవిధానం గురించి చెబుతూ, ఇటువంటి విధానం అనుసరించినట్లయితే మానవజాతి స్థితి బాగుపడుతుందని సాధనసంపత్తిప్రచ్ఛన్నయుద్ధంలో వృథాఅయిపోదని శ్రీమీనన్ అన్నారు.

"మనకు ఏ రాజ్య కూటమితోనూ పొత్తులేదు. అలా పొత్తు ఉన్నట్లయితే మన పర్వ స్వతంత్ర ప్రతిపత్తి హరించిపోయి, మళ్ళీ విదేశ సామ్రాజ్యాధిపత్యం మనకు దాపురించి ఉండేది. వివిధ రకాల మనుష్యులతో నూ మనకు స్నేహసంబంధాలున్నాయి. ఏకూటమితోనూ మనకు పొత్తు లేకపోవడమే ఇందుకు కారణం. బర్మా అంటే మనకు భయం లేదు. సింహళంతో మన స్నేహసంబంధాలు అద్భుతంగా వున్నాయి. అయితే మనము స్నేహ సామరస్యంతోనే ఉండాలనుకొన్నా మనచుట్టూ ఉన్న తిదితిరులను గురించి, ఈ విధంగా అనుకోలేం." అని రక్షణ మంత్రి అన్నారు.

కాశ్మీర్ విషయము ప్రస్తావిస్తూ "భారత దేశములో కలకత్తా ఏ విధంగా ఉన్నదో, కాశ్మీర్ కూడా అంతే, ఏ ప్రభుత్వం గానీ ఏ నాయకుడు గాని, తన దేశ సర్వ స్వతంత్రాధిపత్యానికి హాని కలుగనివ్వరాదు" అన్నారు.

భారతదేశ విశ్వమత్యం సంగతి చెబుతూ "ఈ శతాబ్దారంభంలో బెంగాల్ విభజన సంకల్పించగా, దేశం యావత్తు ఏవిధంగా ఆందోళనపడింది అందరికీ తెలుసు. బంకించంద్రఛటర్జీ వందేమాతరం వ్రాసింది ఒక్క బెంగాలుకే గాదు. సమస్త దేశానికి. మహాత్మాగాంధి జాతీయత్వోద్యమ ప్రపంచంలోకెల్లా బలీయమైన ఒక మహాశక్తిని దేశంనుంచి తరిమివేయగలిగామంటే, దేశం అంతా విశ్వమత్యంగా ఉండటమే అందుకు కారణం. ఈనాడు ఏ అంతర్జాతీయ సంఘంలోనైనా భారత ప్రతినిధి మాట్లాడుతుంటే, అందరూ గౌరవంతో ఆలకిస్తారు. కారణం భారత ప్రతినిధి 40 కోట్ల భారతీయుల అండ ఉండటమే" అని శ్రీ మీనన్ అన్నారు.

భాషాసమస్య విషయం ప్రస్తావించి ఏదేశంలోనూ, ఏరాష్ట్రంలోనూ ప్రజలందరూ ఒకభాష మాట్లాడరనీ, ఉత్తర బెంగాలులో భాషకు విరుద్ధంగా, దక్షిణ బెంగాలులో భాషకు విరుద్ధంగా, ఉంటుందనీ, మతంలోనూ, భాషలోనూ భేదాలు ఉన్నాయి. అయితే దేశమంతటా ఒక్కటేనన్న భావం మరవకుండా, ఏ ప్రాంతం విచ్ఛిన్నమై పోకుండా కాపాడుకోవాలి" అన్నారు.

దేశరక్షణ అందరి బాధ్యత

తరువాత అఖిల భారత కార్మిక కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. డాంగే మాట్లాడుతూ దేశరక్షణ అన్నది అందరికీ సంబంధించిన విశ్వయుక్త ధర్మము; కార్మికులదూ దేశాన్ని రక్షించాలి, అయితే ప్రభుత్వం కూడా, దేశరక్షణపై బ్రతికే వారి శ్రేయస్సు కాపాడాలి" అని విజ్ఞప్తి చేశారు.

భారతదేశంలో యే ప్రాంతానికైనా ప్రమాదం సంభవించినట్లయితే, కార్మికులు, సర్వస్వత్యాగం చేసి రక్షిస్తారని శ్రీ డాంగే, రక్షణమంత్రికి హామీ ఇచ్చారు.

ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి మైత్రేయిబోస్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సుఖం యేమిటో సామాన్య ప్రజకు తెలియనిదే, రాజకీయ స్వాతంత్ర్యం ఎంత ప్రియతమమైనా, ఆర్థరహితమేనని అన్నారు. రోజు తిండిదొరకలదన్ని హామీ, ఉద్యోగం ఖాయంగా ఉంటుందన్న నమ్మకం జనానికి కలగాలని, మనిషి, మనిషిగా బ్రతుకగల పరిస్థితులు ఏర్పడాలని, ప్రభుత్వం కార్మికులలో విశ్వాసం ఉంచి, సమతిశాంతి సౌభ్రాతృత్వము వీటితోనూతన సమాజం నిర్మిస్తుందని ఆశిస్తున్నానని శ్రీమతి బోస్ అన్నారు.

శాంతిపథికులమైనా దురాక్రమణ సహించం

"శాంతిపథాన్నే మనం ఇంకా అనుసరిస్తాం అయినా మనదేశంలో ఒక్క అంగుళం మేర భూభాగంపైనైనా దురాక్రమణ జరిగితే సహించం. మన సరిహద్దులపై దురాక్రమణ జరిగితే, మన స్వతంత్ర ప్రతిపత్తిపై దురాక్రమణ జరిగినట్లే. స్వతంత్ర ప్రజలమైనందు ఆటువంటిదానిని సహించేదిలేదు" అనిభారతరక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ పారిశ్రామికుల ప్రభుత్వ ఉద్యోగుల సమావేశంలో ప్రసంగిస్తూ స్పష్టం చేశారు. ఏ అవాంతరం వచ్చినా ఎదుర్కొనడానికి ప్రజలు, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలవారు సర్వసన్నద్ధమై జాగరూకులుగా ఉండాలని నూటికి నూరుపాళ్ళు సురక్షితంగాఉన్నామని ప్రజలు భావించరాదని ఆయన హెచ్చరించారు.

అణువు బాంబులు ఎవరిపై వేయాలని

ఇటీవల ఆంకారా సమావేశంలో పాకిస్తాన్ ప్రధానమంత్రి అణువు బాంబులు తమకివ్వాలని పాశ్చాత్య రాజ్యాలను అర్థించిన సంగతి చెబుతూ "ఈ బాంబులను ఎవరిపై వేయాలని పాకిస్తాన్ ప్రధాని ఊహ" అని మీనన్ ప్రశ్నించారు.

పాకిస్తాన్‌తో పోటీగా భారతదేశం ఈ బాంబులను సమకూర్చుకోదనిఅంటూ "మూడు కాలు గేళ్లలో అణువుబాంబులనునిర్మించుకోగలసాధనసంపత్తి మనకు ఉన్నది. వాటిని నిర్మించగల సిబ్బందీ ఉన్నారు. ఈ సంగతి ఇంతవరకూ మనం చెప్పలేదు. అయినా యిందులో రహస్యమేమీ లేదు. ఒకదేశం తన ఆత్మరక్షణకోసమైనా సరే అణువు బాంబులను, ఉదజని బాంబులను ప్రయోగించడం, మానవజాతిపట్ల అపచారం చేయడమేననిమనభావం. అందుచేత అణువు బాంబులను స్వతః నిర్మించాలనిగాని ఎవరైనా ఇస్తే వాటిని ఉపయోగించాలని ఆలోచనగాని మనకు ఏకోశానా లేదు" అని శ్రీ మీనన్ స్పష్టం చేశారు.

"భారతదేశం శాంతికాముకమైన దేశం. ఏ దేశంపైనా దాడిచేయదు. ఈనాడు మన సైన్యంలోని ఒక్క సిపాయిగాని ఒక్క నావికుడుగాని ఒక్క విమానంగాని, శాంతిరక్షకులో తప్ప మరెక్కడా లేరు. ప్రపంచ శాంతికోసం భారతసైన్యం అద్భుతమైన సేవ చేసింది. ఇప్పటికింకా భారతసేవలు గాజాప్రాంతంలో శాంతిని కాపాడుతున్నాయి. యుద్ధవిరమణ సరిహద్దుపట్టుటైనా గాని ఇటుపైనా గాని, భారత సేనలరక్షణ గౌరవాదరాలు పొందిన సేన మరొకటిలేదు."

"జాతీయ సర్వస్వతంత్రం అన్న భావం ఇదివరకెన్నడూ కలుగలేదు. ఇప్పుడు దేశంలో అది కలిగింది. ఈ మహత్తర సంప్రదాయాన్ని భారత సైన్యం నిలబెట్టుకొని విదేశాలలో గొప్ప ప్రతిష్ఠ సంపాదించింది" అని మీనన్ వివరించారు.

భారతదేశానికి జపాను అప్పు

ఇరుదేశాల ప్రతినిధుల మధ్య ఒప్పందం

టోక్యో, ఫిబ్రవరి 1: భారతదేశానికి 1800కోట్ల యెన్‌లను అప్పుఇవ్వడాన్ని గూర్చి టోక్యో భారత-జపాన్ ప్రతినిధుల మధ్య సాగుతున్న సమావేశాలు చవలు జయప్రదంగా ముగిశాయి.

పౌనుల్లో ఈ1800కోట్ల ఎన్నులు.180 లక్షల పౌనులు అవుతాయి. ఈ మొత్తాన్ని, జపాను నుంచి భారతదేశం కొన్నించుకొనే సరుకు సామగ్రులకు ఇస్తారు. ఇట్లా ఈ సమావేశాలలో ఒప్పందం కుదిరింది. దీనిమీద ఫిబ్రవరి 6న సంతకాలు జరుగుతాయని, జపాను విదేశాంగశాఖ ఉద్యోగులు చెబుతున్నారు.

ఈ ఒప్పందంలో ఏమివున్నదీ తెలియడంలేదు కాని తెలిసిన వాళ్లు చెబుతున్నదాన్ని బట్టి, అమెరికాలోని ప్రపంచ బ్యాంకుఎట్లా అప్పుఇస్తోందో, అదేమాదిరిగా, జపానుకూడాతనఅప్పును భారతదేశానికి ఇస్తుందని తెలుస్తున్నది. వడ్డీరేటు, అవ్వి, అట్లాగే వుంటాయి. ఈ పద్ధతి, జపాను ఎగుమతి దిగుమతి బ్యాంకు ఇచ్చే అప్పులపద్ధతి కన్నా మెరుగు అని గూడా అంటున్నారు.

వచ్చే మూడు యేండ్లలోను దీన్ని ఇస్తారు. మొదటి సంవత్సరంలో 500 కోట్ల యెన్నులు (50 లక్షల పౌనులు) ఇస్తారు.

ఈ అప్పు మొత్తాన్ని భారతదేశం రూపాయలు ఇచ్చి తీర్చడానికిలేదు. డాలర్లో, పౌనులో ఇచ్చి తీర్చాలి. లేదా సరుకుఇచ్చి తీర్చుకోవచ్చు.

ఈ డబ్బుపెట్టి భారతదేశం జపానులో కారులు, యంత్రాలు, ఇతర పెట్టుబడి సామగ్రులు కొనదలచుకున్నట్లు ఈ సమావేశాలలో ఇల్లడి అయింది. ఈ జాబితాను, ఈ ఒప్పందానికిచేర్చి ప్రకటిస్తారు.

ఈ సందర్భంలో జపాను-భారత దేశాలమధ్య వాణిజ్య, నౌకాయాన సమాధానంకోసంకూడా సంతకాలు నడిచాయి. ఇవి చాలా సాఫీగా జరిగినట్లు అభిజ్ఞులు చెబుతున్నారు. అయితే ఒప్పందం కుదిరింది, లేనిది, మాత్రం తెలియదు. అందువల్ల ఈ సమావేశాలు తిరిగి ఢిల్లీలోగూడా సాగవలసి వుంటాయని ఇక్కడివారు అనుకుంటున్నారు.

సాంబమూర్తి అస్తమయం

(1 వ పేజీ తరువాయి)

చింది. ఆయన భౌతికదేహం అంతరించింది. కాని ఆయన వ్యక్తిత్వాన్ని, ఆంధ్రులు ఎల్లకాలం గుర్తుంచుకొని మన్నన చేస్తారు.

ధైర్యంగల నాయకుడు శ్రీ గోపాలరెడ్డి విచారం

ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఇట్లా సంతాపం ప్రకటించారు: "స్వరాజ్య సమరంలో పాల్గొన్న సాహసయోధుడు శ్రీ సాంబమూర్తి స్వరాజ్యం రాకముందు చాలాకాలం కిందటనే స్వాతంత్ర్యంవస్తే రిపబ్లికన్ పరిపాలనా నిర్వహణ పద్ధతులను గురించి ఆయన ఆలోచించడానారంభించారు; దేశం కోసం శ్రీ సాంబమూర్తి తన సర్వస్వాన్ని త్యాగంచేశారు. దేశసేవలో సర్వస్వమూ త్యాగంచేసి దాదాపు రాజకీయ సన్యాసి అయినారు. ప్రదేశ్ కాంగ్రెసుకు ఆయన ప్రధాన కార్యదర్శిగా ఉండగా నేను సహాయ కార్యదర్శిగా పనిచేశాను. ఆంధ్రజిల్లాలో జిల్లాబోర్డు ఎన్నికలనూ, శాసనసభ ఎన్నికలనూ ఆయన ఎట్లా నిర్వహింపజేశారో నాకు తెలుసు. జైలులోకూడా ఆయనతో నాకు చాలా పరిచయం.

"1937 లో ఆయన మొదటి సభాపతి. చాలా సమర్థుడైన సభాపతిగా వ్యవహరించారు. ఆయన చెప్పే నిర్ణయాలు తిరుగులేనివిగా ఉండేవి. చాలా కాలంగా ఆయన జబ్బుగా ఉన్నా ఇంత త్వరలో మరణిస్తారని నేను అనుకోలేదు. 1886 లో తన రాత్రినాడు ఆయన జన్మించి 70 సంవత్సరాలు జీవించారు. ఉత్సాహవంతుడు; చైతన్యవంతుడు. సమర్థుడైన వ్యవస్థా నిర్వాహకుడు ఆయనను కోలుపోవడంతో ఆంధ్ర దేశం చాలా నష్టపడింది."

సంపూర్ణ స్వరాజ్యం కావాలన్న ధీరుడు

రెవెన్యూమంత్రి విచారం

"దేశమంతా అధినేత ప్రతిపత్తి కావాలని అంటున్న రోజులలో శ్రీ సాంబమూర్తి దేశానికి సంపూర్ణ స్వరాజ్యం కావాలని అన్నారు. ఆంధ్రలో త్యాగానికి ఆయన చిహ్నం" అని రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు విచారం ప్రకటించారు. ప్రకటనలో ఇంకా ఇట్లా ఉన్నది: "1920 లోనూ, ఆ తరువాత, ఆంధ్రలో జరిగిన ఉద్యమాలను ధైర్యంగా శ్రీ సాంబమూర్తి నడిపించారు. ఆటుతిరుగుతూ వారి వెంట యువకులు క్రమశిక్షణ, క్రమశిక్షణ, సేవాధర్మం ఆయన జీవితాదర్శాలు. చాలా కొద్ది సంవత్సరాల పాటు ఆయన కాంగ్రెసు సంస్థలో నిమిత్తం లేకుండా బయటికి వచ్చినా, మళ్ళీ తనంతటతాను సంస్థలో చేరి తన భక్తిని వ్యక్తంచేశారు. ఆంధ్రులందరితోనూ, ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లావారిలో ఆయన పేరు కొన్ని తరాల దాకా నిలిచి ఉంటుంది, ఆయన ఆత్మకు శాంతి చేకూరు గాక!

ఒక మహానక్షత్రం రాలిపోయింది

సభాపతి సంతాపం

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఇట్లా సంతాపం ప్రకటించారు: "ఆంధ్ర ఆకాశంనుంచి ఒక మహానక్షత్రం రాలిపోయింది. స్వాతంత్ర్య సాధన యజ్ఞంలో ఆంధ్ర దేశంలో ముందుకు దూకి సర్వస్వమూ త్యాగంచేసిన మహాధీరుడు శ్రీ సాంబమూర్తి, ధైర్యశాలి. ప్రజలకు విశేష ధైర్యోత్సాహాలను కలిపించి ముందుకు నడిపించిన నాయకుడు. ఆయన చేయని త్యాగం అనేదే లేదు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకూ, విశాలాంధ్ర యేర్పాటుకూ ఆయన విశేష కృషి చేశాడు. తిక్కనవారంతా అంత ప్రోత్సాహం మిత్రుని రోజులలో శ్రీ పాట్టి శ్రీరాములు ప్రాయోపవేశం చెయ్యడానికి తన గృహంలో స్థానం ఇచ్చి రక్షణ కలుగ జేసిన చారిత్రక పురుషుడు. మదరాసు శాసనసభ సభాపతిగా ప్రశంసనీయమైన ప్రఖ్యాతమైన నిర్ణయాలు ఆయన ఇచ్చారు. ఆయన లేనిలోటు తీరదు. వారి కుటుంబానికి హృదయ పూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను."

డా॥ పట్టాభి సానుభూతి

హైదరాబాదు, ఫిబ్రవరి 2: డా॥పట్టాభి సీతారామయ్యతాలా ప్రకటించారు కాకినాడలో ఆయన్ను పోలీసులుపట్టుకొని 68 దెబ్బలు గట్టిగాకొట్టారు. అప్పటికే ఆయన చనిపోయి వుండవలసింది. కాని అప్పుడు భగవంతుడు శ్రీసాంబమూర్తిని రక్షించాడు.

శ్రీ సాంబమూర్తి పట్టి అనుయాయి మాత్రుడుకాదు. 1926 లో గౌహాతీలో స్వాతంత్ర్యానికి మార్గందిద్దాడు. తీవ్రమైన కార్యక్రమంకోసం ఆ సభలో ఆయన పోరాటం సాగించాడు. ఆయన శరీరతః మహా బాధపడ్డాడు. కాని ఆయన ఆత్మ ఎప్పుడూ ఉన్నతంగానే వుంది.

ఇప్పుడు మనం ఒక మహావీరుణ్ణి నష్టపోయాము.

శ్రీ మాడపాటి విచారం

శ్రీ మాడపాటి హనుమంతరావు ఇట్లా అన్నారు: "ఆంధ్రమహానాయకులలో ఒకరైన మహర్షి సాంబమూర్తి అస్తంగతులైనందుకుసంతాపము తెలుపుచున్నాను. ఆంధ్ర ఉద్యమానికి, విశాలాంధ్ర ఉద్యమానికి, ఆయన యెంతో సేవచేశారు. విశాలాంధ్ర నిర్మాణములో వారు హైద్రాబాదు వచ్చారు. వారి త్యాగము అపూర్వమైంది. రాష్ట్రము, స్వరాజ్యము, విశాలాంధ్రము, తమ కళ్లతో చూడగలిగిన ధన్యజీవి ఆయన. వారి కుటుంబానికి నా సానుభూతి తెలుపుతున్నాను."

జీవిత విశేషాలు

దేశమంతా పర్యటించి కాంగ్రెసు ప్రచారం చేస్తున్న రోజులలో చేతికందివచ్చిన ఒక్కొక్క కొడుకూ మరణిస్తే చలించనిది—ఆఖరుకు కంటనీరు పెటని స్థితిప్రజ్ఞుడు బులుసు సాంబమూర్తిగారు.

సాంబమూర్తిగారికి కలిగిన ఆ ఆపదను తలుచుకొని రాజోలు సభలో దేశభక్తకొండా వెంకటప్పయ్య పంతులుగారు కంట తడిపెట్టారు. "అంగవస్త్రధారి సాంబమూర్తిగారు సేవలో పుత్రవియోగదుఃఖాన్నంతా మరచిపోయినారని" కన్నీరు పెట్టింది శ్రీ పరోజనీదేవి.

ఆయన త్యాగనిరతిని నిరూపించడానికి, ఆయన సమదృష్టిని వివరించడానికి పైన వివరించిన సంఘటన చాలదు. గాంధీమహాత్ముడు కాకినాడకు వచ్చినప్పుడు స్త్రీలంతా తమ ఆభరణాలను తీసి బాపూజీకి కానుకలుగా సమర్పిస్తున్నారు. రాజకీయాలవల్ల సంపాదన మానుకొని సాంబమూర్తిగారు అప్పటికే భారతదేశంలోని ప్రజా సామాన్యాలో ఒకరైనారు. సాంబమూర్తిగారి భార్యకు గాజులుతప్ప మరేమీ లేవు. గాంధీజీకి కానుకగా ఇచ్చేందుకు తన వద్ద యేమీ లేదని ఆమె సిగ్గుతో నుంచోనుండగా "ఓసి పిచ్చిదానా! ఆ రెండుగాజులూ ఇచ్చివేయరాదూ" అన్న మనవో జాతుడు శ్రీసాంబమూర్తి. ఆయనజననం 1886లో

శ్రీ బులుసు సాంబమూర్తి బి. ఏ. బి. ఎల్. విజయనగరం కళాశాలలో ఫిజిక్స్ అధ్యాపకుడుగా కొన్నాళ్ళు పనిచేశారు. 1911-20 మధ్య కాకినాడలో క్రిమినల్ న్యాయవాదిగా పనిచేశారు. ఆ రోజులలో ఆయన సంపాదనకు లోటులేదు. సిల్కుసూట్లు వేసి జిల్లా అంగరేటా క్రిమినల్ కేసుల సందర్భంలో మోటారు సైకిలుమీద ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తిరుగుతూండేవారు.

గాంధీజీ సహాయ నిరాకరణోద్యమం రావటంతో ఆ సూట్లను అవతల పారేసి కొల్లాయిగుడ్డ కట్టి చొక్కా అయినా లేకుండా

నగలవంటివాటి మాదిరిగానే పుస్తకాలు కొనే అలవాటు

అలవరచుకోవాలని విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 31: "వస్త్రాలూ, నగలమాదిరిగానే పుస్తకాలనుకూడా మన వినియోగానికి కొని, ఇతరులకు బహుమతులుగా ఇవ్వడానికికూడా కొనే అలవాటు అలవరచుకోవాలి."అని ఐక్యరాజ్య సమితి సాంఘిక వైజ్ఞానిక పరిషత్తు డైరెక్టరు జనరల్ డాక్టరు మాల్కమ్ ఎస్. ఆదిశేషయ్య అన్నారు.

సమీప భారత గ్రంథ ప్రచురణ సంస్థ అధ్యర్యాన పుస్తక ప్రచురణ అనే అంశంపై చర్చా సదస్సేర్పాటు గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ ప్రారంభించారు. ఇటువంటి చర్చాసదస్సేళలలో ఇది రెండవది. మొదటిది మదరాసులో శ్రీ సి. పి. రామస్వామి అయ్యర్ అధ్యక్షతన జరిగింది.

ఈ చర్చా సదస్సేళంలో నా అంశం విభాగాలుగా సదస్సులో చదవబడ్డ వ్యాసాలు (1) పుస్తకం మైఅట్ట (2) ప్రధానంగా బాల సాహిత్యంలో బొమ్మలు. (3) ప్రమాణకలలో పుస్తక ప్రచురణ.

ఉస్మానియా మహిళా కళాశాలలో ఇటీవలి నుంచీ నాలుగు రోజుల ఈ చర్చా సదస్సేళం జరుగుతుంది. ఈ సదస్సేళం సందర్భంలో గ్రంథప్రదర్శన కూడా ఏర్పాటయింది.

సదస్సేళంలో డాక్టరు మాల్కమ్ ఎస్. ఆదిశేషయ్య ఇట్లా చెప్పారు:

"పుస్తకాల కాడకంలో మనకు ఒక చిత్రమైన సంప్రదాయం ఉన్నది. పుస్తకాలంటే పూజ్యభావం ఉన్నది కనుక, ప్రతి సంవత్సరమూ సరస్వతీ పూజ, విజయక దసరా రోజులలో ఈ సంప్రదాయాన్ని అనుసరిస్తాము. ఆ రోజులలో గ్రంథాలను బయటికి తీసి దుమ్ము ధూళి దులిపి పూజ చేస్తాము. ధోవతులూ, చీరెలూ, వగలూ కొన్నట్టు పుస్తకాలను కొనము. పూల దండలూ, పండ్లూ మిత్రులకు బహుమతిగా ఇచ్చినట్టు పుస్తకాలను ఇవ్వము. మన దేశంలో అటువంటి సంప్రదాయం లేదు. పిల్లుకూదిరిగా అరువుగా ఇచ్చే సంప్రదాయమూ, అరువుగా తెచ్చుకునే సంప్రదాయమూ మనకు లేవు. నా దేశంలో పలవైన సంవత్సరాలుగా ఉన్న రోజులలో ఎనిమిది పుస్తకాలు నాకు బహుమతిగా వచ్చినవి. నమితి విద్యాశాస్త్రజ్ఞానిక పరిషత్తు ఉద్యోగిగా ఫ్రాన్సు, ఇతర ఐరోపాదేశాలలో ఉన్న ఏడు సంవత్సరాలలో నూ రెండువందల పుస్తకాలు బహుమతులుగా నాకు వచ్చినవి. వస్త్రాలు, నగలు కొన్నట్టు పుస్తకాలనుకూడా మన అవసరానికి మనం కొనాలి. పండ్లూ, పూలమాదిరి మిత్రులకు బహుమతులుగా ఇచ్చేటు పుస్తకాలనుకూడా ఇవ్వడానికి పుస్తకాలుకొని అలవాటు అలవరచుకోవాలి."

"పుస్తక ప్రచురణ అనేది ఉద్యోగపైన పని. మానవుల అభిప్రాయాలు, ఆలోచనల సంక్రమీకరణ పుస్తకం. పుస్తక ప్రచురణవల్ల ద్వివిధ ప్రయోజనాలున్నవి. మన పూర్వీకుల మేధాశక్తి మనవద్ద పుస్తకాలద్వారా మనకు అందుతుంది. మన ఆలోచనలు పుస్తకాలలో క్రోడీకృతమవుతవి. పూర్వీకుల ఆలోచన సంపద ప్రాతిపదికగా మన మేధాశక్తి రూపొందుతుంది వికసిస్తుంది."

నిర్మాణాత్మకంగా ఉండాలి

"పైన వివరించిన ద్వివిధ ప్రయోజనాలదృష్ట్యా పుస్తకాల ప్రచురణ, జాతీయం అనేవి మానవాభిప్రాయాల ప్రకటనకు ముఖ్యసాధనాలని గ్రహించి పుస్తకాల ప్రచురణలో కొన్ని ముఖ్యాంశాలను పాటించాలి. ఒక రకం ప్రచురించిన పుస్తకాలనే మరొకరకం ప్రచురించరాదు. పుస్తకాలు నిర్మాణాత్మకంగా ఉండాలి. అంతేగాక ప్రతి పుస్తకమూ నూతన సృష్టిగా ఉండాలనికోరను. ఈనాడు వెలువడుతున్న పుస్తకాలలో చాలమేమీటో పాశ్చాత్య సంస్థలు ప్రచురిస్తున్న పుస్తకాలను చూచి నిర్గళ్చుకోవచ్చు. పవిత్ర గ్రంథాలూ, చారిత్రక గ్రంథాలూ ఒకటెంపకా, వినోద గ్రంథాలు మరొకటెంపకా వెలువడుతున్నవి. దైనందిన జీవితానికి వినియోగపడే పుస్తకాలనేవేమీ కనిపించడమే లేదు."

"ఆలోచనలకు కవిత్వం కలిపించి, అవసరం ప్రయోజన పడనవసరం లేకుండా కావలసిన అంశాలను వివరించి చెయ్యకలిగేటు పుస్తకాలు ఉండాలి. ఈ దృష్టితో చూస్తే ఈనాడు మనదేశంలో ప్రచురితమవుతున్న గ్రంథాలను కొనుచేసే అవసరాలేమీ కనిపించడం లేదు. ఈనాడు మన దేశంలో వెలువడుతున్న జాతీయ బాల గ్రంథాలు మానవుని ఆలోచనాశక్తిని పెంపొందించడం లేదు. నిర్మాణాత్మక దృష్టికి తావుంద మివ్వడం లేదు. లోకమంతటికీ తెలిసిన అంశాలనే చాలా గ్రంథాలలో వ్రాస్తున్నారు. వాటిని చదవడం వల్ల ఆయోప్పటికి కానవి ఏమి చేయవలసినదీ పాఠకునికి అంతు పట్టడం లేదు."

"పరస్పర జగత్తులో ఎదుర్కొంటున్న సమస్యలను చిత్రిస్తూ పూర్వీకుల మేధాసంపదను గ్రంథాలు మనకు అందచేయడం అవసరం ఇటువంటి గ్రంథాలు-అంటే పూర్వీకుల మేధాసంపదను వివరించే వచన పద్య గ్రంథాలు పూర్వము నుంచీ మనకు చాలా వున్నవి. అయితే ప్రస్తుత సమాజ స్థితి, శాస్త్రవిజ్ఞానము, ఆర్థిక వ్యవస్థల దృష్ట్యా వచ్చేప్పటికి మన గ్రంథాలలో చాల లోపాలు కనిపిస్తవి. ఇటువంటి పుస్తకాల సందర్భంలో నే పాశ్చాత్యులను చూచి మనం కొన్ని సంగతులను నేర్చుకోవాలి."

వ్యవధి లేని రచనలు

"పవిత్ర కావ్యాలకూ, పాఠ్య గ్రంథాలకూ వ్రాసే సందర్భములో నిన్న మొన్న జీవరహిత మనరచయితలకు కొంత వ్యవధి ఉండేది; నుంచి నుంచి అంశాలను వ్రాసే అవకాశం ఉండేది. పరిశోధనలు రాను రాను ఈ వ్యవధిని తగ్గిస్తూ వచ్చినందున ఆ పరిస్థితి అవకాశం అనేది కూడా లేకుండా పోయింది. తగినంత వ్యవధి లేకపోవడమే కళాశాలలలోనూ విశ్వవిద్యాలయాలలోనూ వినియోగించవలసిన పాఠ్యగ్రంథాలు—మన చదువుల రోజులలో "బజారు నోట్సులు" మాదిరిగా తయారు కావడానికి కారణంగా కనిపిస్తుంది. రచయితలు నిర్మాణాత్మకతకే వృథా కాకుండా చూచుకోవలసినదిగానూ, లోపాలు సరిదిద్దుకునేందుకు ప్రయత్నించవలసినదిగానూ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈనాటి భారతదేశంలో మూట్లాడగల రచయిత పదికోట్లమంది భారతీయులభాషలలో వారివారి కష్టసుఖాలనూ, ఆశలనూ, సంగతిసందర్భాలనూ, యోగక్షేమాలనూ చిత్రించగల రచయిత ఈనాడు కావాలి. జీవితాన్ని సార్థకంచేసే మార్గాలను సూచించే రచయిత ప్రజలకు తనాడు కావాలి."

"ఇంగ్లీషుభాష తెలిసినవారికి మాత్రమే కాక దేశంలోని ప్రజలందరికీ పుస్తకాలుఅర్థంకావాలి. నిరక్షరాస్యత నిర్మూలనకృషికి అనుగుణంగా ఆ నిష్పత్తిలో ఇంకా ఎక్కువ పుస్తకాలను ప్రచురించే కార్యక్రమం అవసరం. దేశంలోకల్లా తక్కువ ఆదాయం వచ్చే ప్రజల కొసగోలకు ఆదరుబాటులో ఉండేధరలకు పుస్తకాలనుఅమ్మే కార్యక్రమం కావాలి. పుస్తకాలు కొనే వాళ్ళల్లో రకరకాల మనస్తత్వాలూ అభిరుచులకు అనుగుణంగా పుస్తకాలను ప్రచురించే కార్యక్రమం కావాలి."

ఐక్యతకు దోహదం

"విభిన్న సంస్కృతుల ప్రజలున్న మనదేశంలోని ప్రజలందరూ పటిష్ఠమైనజాతిగా రూపొందడానికి పుస్తకాలు గొప్పసాధనాలు. ఆ ఆశయసాధనకు అనుగుణంగా పుస్తకాలుండాలి. వివిధప్రాంతాలలోని కళలు, ఆచార సంప్రదాయాలనూ, సంస్కృతులనూ విశదం చేసి పరస్పరవిద్యాజ్ఞానాన్ని పెంపొందించి ఐక్యతను అభివృద్ధి చేసేటు గ్రంథాలుండాలి. వివిధదేశాల సంస్కృతులనూ ఇదే సూత్రం పరిస్తుంది. ఒకదేశంలో వెలువడే గ్రంథాలనుబట్టి ఆదేశంలోని ప్రజల అనుభవాన్నీ, వైదుష్యాన్నీ తెలుసుకోవడానికి దృష్టిలో పెట్టుకోవాలి."

"మంచి పుస్తకాలు చదవడానికి బాగా అలవాటుపడి, ఇంకా ఇంకా పుస్తకాలు చదవాలనే ఆకాంక్ష గల వారికోసంకూడా పుస్తకాలను ప్రచురించాలి. అటువంటి వారికోసం ఆకర్షణీయమైన, విశేష సమాచారంగల పుస్తకాలను తక్కువ ధరలకు ప్రచురించాలి. ఇది చాలా ముఖ్యమైన సంగతి. అందుకు అనుగుణంగా పుస్తక ప్రచురణ వ్యవహార నిర్వహణలో ఎదురౌతున్న సమస్యలను గురించి పరిశోధనల అవసరం. పదజాత్ర మనం, లిపిభాష, వాడుకభాషలవంటి వాటిని గురించి కృషిచేసే సంస్థలకూ, వ్యక్తులకూ తన సహాయం చెయ్యడానికి విశ్వరాజ్య సమితి విద్యాశాస్త్రజ్ఞానిక పరిషత్తు సిద్ధంగా ఉన్నది. మంచిపుస్తకాలు విశేషంగా ప్రచురించే సంస్థలకుకూడా సమితి విద్యాశాస్త్రజ్ఞానిక పరిషత్తు సహాయపడుతుంది."

"జాతీయ అవసరాన్నిబట్టి పారిశ్రామికం మంచి పుస్తకాలను ప్రచురించే సంస్థలలో, సమాజాభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సాంకేతిక విషయిక పత్రికలూ, ప్రకృతి పరిశీలన, ప్రకృతి సంపద వివరించే పొత్తులు తయారు చేయడానికి కాలంతదేశాలలోని పుస్తక ప్రచురణ సంస్థలతో సమితి విద్యాశాస్త్రజ్ఞానిక పరిషత్తు సంప్రదిస్తుంది.

"పుస్తక ప్రచురణ, సంపాదక కార్యకలాపాలలో సంబంధంగలవారి తర్ఫీదు సహాయపడేటు, కార్యశాలలూ ఏర్పాటు చేయడంలో సహాయపడడం సమితి విద్యాశాస్త్రజ్ఞానిక పరిషత్తు చేస్తున్న మరొక పని. అంగీకార పుస్తక ప్రచురణ, సంపాదక వ్యవహారాలలో శిక్షణ ఇచ్చే ప్రణాళికలకుకూడా సమితి విద్యాశాస్త్రజ్ఞానిక పరిషత్తు సహాయం అర్థిస్తుంది.

"పుస్తక ప్రచురణ, పుస్తకాలలో బొమ్మల చిత్రణ, పుస్తకాల సంపాదక, గ్రంథసంస్థల సందర్భంలో ఈ కాలపు పరిశోధనలలో ఆధ్యర్థులకూ ఫెలోషిప్పులను సమితి విద్యాశాస్త్రజ్ఞానిక పరిషత్తు ఇస్తుంది" గ్రంథాలను ప్రచురించే సంస్థలకూ, వ్యక్తులకూ సాంకేతిక సహాయం కూడా కూడా సంస్థ ఇస్తుంది. అందుకు సంబంధించిన సాంకేతిక అంశాలను వివరించే గ్రంథాలను ఇతర దేశాలనుంచి సమితి విద్యాశాస్త్రజ్ఞానిక పరిషత్తు తెప్పించి గ్రంథాలయంగా ఏర్పాటు చేసింది. అవసరమైన సంస్థలకు వాటిని ఇస్తాము. గ్రంథ ప్రచురణకు సంబంధించిన సమితి విద్యాశాస్త్రజ్ఞానిక పరిషత్తు ప్రాంతీయ కార్యాలయాన్ని మనకాశీ దేశాల అంగీకారంతో పారిస్సులో ఏర్పాటు చేస్తున్నాము. గ్రంథ ప్రచురణకూ, పంపిణీకి సంబంధించిన సూచనలన్నీ ఆ కార్యాలయానికి ఉంటవి."

గవర్నర్ సాచార్ సలహా

హైదరాబాదు, జనవరి 31: సక్రమమైన పద్ధతులలో భారతదేశం ప్రజాస్వామికంగా తయారయ్యే విజ్ఞానాన్ని పెంచడానికి సాహిత్యరచన, ప్రచురణ జరగటం అవసరమని ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సాచార్ చెప్పారు.

గవర్నరు, దత్తుణాది భాషాగ్రంథ సంస్థ, గ్రంథప్రచురణకుండలి యాజమాన్యాన ఏర్పాటైన గ్రంథప్రచురణ గోష్ఠిని ప్రారంభించారు. మూడురోజుల పాటుజరిగే గోష్ఠిలో గ్రంథపరిశీలనకు సంబంధించిన వేలకొద్దిమంది పాల్గొంటారు. గ్రంథప్రచురణతో సంబంధమున్న వారందరికీ మంచి వాతావరణాన్ని విద్యాసాంస్కృతిక సంస్థ అనేవాంటు పైకెక్కిరు జనరలు డాక్టరు యం. ఎస్. ఆదిశేషయ్యకూడా గోష్ఠిలో పాల్గొంటున్నారు.

పుస్తకాలకు గిరాకీ ఎక్కువ అవటంతో పుస్తకప్రచురణ సమస్యలు కూడా ఎక్కువ అయ్యాయని గవర్నరు అన్నారు.

"ప్రజలలో చైతన్యం కలిగించడం ముఖ్యలక్ష్యం. అది పరిపూర్ణ విజ్ఞానం, పరిపూర్ణ పుస్తకపఠనం వలనగానిరాదు. మనిషిలోని దౌర్బల్యాన్ని, దుర్గుణాలను తొలగించి చక్కని పుస్తకాల పాఠకుని నిలబడేటట్లుగా గ్రంథప్రచురణ జరగాలి. పుస్తకాలను ప్రచురించటమే కాక అనేక భాషల్లో ప్రచురించవలసి వుంది. ప్రాంతీయ భాషలకు ప్రోత్సాహం ఇవ్వడంలోనే ఈ సమయంలో ఉత్తమగ్రంథాల అవసరం అనుభవం కావలసి వస్తుంది. ప్రాంతీయ భాషల్లో అమూల్యమైన సాహిత్యం, విజ్ఞానం ఎంతో వుంది. దానిని తర్జుమాచేసే ప్రయత్నానికి అందివేయాలి. విద్య, విజ్ఞాన ప్రచారసాధనములైన పుస్తకములవల్ల జనసామాన్యానికి అందుబాటులో వుండాలి. విజ్ఞానప్రచారానికి ఆర్థిక ఆపమర్థత అడ్డంకం కావడానికి" అని శ్రీ సాచార్ చెప్పారు.



కర్నూలులో స్త్రీల కళాశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రికి రు 2 లక్షల చందాలు చేసి ఇచ్చారు. నందిగామ బాలికల సంఘాధ్యక్షురాలు శ్రీ అత్తమ్మగారు నాగభూషణంచెట్టి సన్మానపత్రం సమర్పించారు. చిత్రంలో ఎడమనుండి శ్రీ కసిరెడ్డి వెంకటరెడ్డి (ఒక లక్షరూపాయలు ఇచ్చారు) శ్రీ బి. వి. కేశవరెడ్డి, మంత్రులు వున్నారు.



కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో నూతనంగా నిర్మించిన భవనానికి ఇటీవల కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ ప్రారంభోత్సవం జరిపారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డినీ, విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావునూ, వైద్యశాఖ డైరెక్టరు పేరుతో కె. ఎస్. రావునూ కూడా చిత్రంలో చూడవచ్చు.



కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో కొత్తగా నిర్మించిన భవనానికి ప్రారంభోత్సవం జరిపేముందు కేంద్రఆరోగ్యమంత్రి డి. పి. కర్మార్కర్ ఆక్కడ ఒకసభలో ప్రసంగించారు. ఎదమనుండి: శ్రీయుతులు ఎస్. వి. పి. పట్టాభిరామారావు, కర్మార్కర్, సంజీవరెడ్డి, కె. ఎస్. రావు.

గుంటూరు వైద్యకళాశాలలో ఇటీవల ఏర్పాటైన వైద్యప్రదర్శనను గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ తిలకించారు.

వ్యభిచార నిర్మూలన

సమాజాభివృద్ధికి ముఖ్యమని రాష్ట్రపతి హితవు

అహమ్మదాబాద్, జనవరి 31: సమ్యమైన మార్గంలో సమాజం అభివృద్ధి చెందటానికి, వ్యభిచారంలాంటి సాంఘిక దురాచారాలను నిర్మూలించాలని, యీ కార్యక్రమాన్ని పట్టుదలతో నిర్మాణాత్మకంగా కొనసాగించాలని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ చెప్పారు.

సుఖవంతమైన జీవితానికి ధనం ఎంత అవశ్యకమో, యీదు రాచారాల నిర్మూలన కూడా అంత ముఖ్యమని, ఆరోగ్యశాస్త్ర విషయంలో కృషి చేస్తున్న నైతిక, సాంఘిక సంఘ ఆరవ సమావేశానికి సందేశంపంపుతూ డాక్టర్ రాజేంద్రప్రసాద్ తెలియజేశారు.

ఈ దురాచారాల నిర్మూలనకు అవలంబించే పద్ధతి అంత అధికారపూర్వకంగా కాకుండా, మానవత్వాన్ని స్పందింప జేసేదిగా ఉండాలని శ్రీ సెహ్రూ తమ సందేశంలో సూచించారు.

వ్యభిచార సమస్యను అత్యంత దయార్ద్రభావంతో పరిష్కరించటం అవసరమని రాష్ట్రగవర్నర్ శ్రీ శ్రీ ప్రకాశ తెలియజేశారు.

కేంద్ర ఉపమంత్రి శ్రీమతి వయొలెట్ ఆల్వా యీ సమావేశానికి అధ్యక్షత వహించారు. దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి 800మంది పైచిలుకు ప్రతినిధులు వచ్చారు.

శ్రీ శ్రీ ప్రకాశ మాట్లాడుతూ ఈ వ్యభిచార నిర్మూలన సమస్య క్రొత్తది కాదని, నాగరికత ఆరంభ దినాలనుంచి యీ దురాచారాన్ని తొలగించటానికి చాలామంది కృషిచేస్తూ వచ్చారని అయితే దురదృష్టవశాత్తు, వారి చర్యలు చాలాభాగం విఫలం అయినాయని అన్నారు.

నిరుద్యమైన కుటుంబ వ్యవస్థ, సాంఘిక భేదాభావాల ఏర్పాటు, మామూలు పరిస్థితులకంటే తక్కువ స్థాయిలో జీవిస్తున్న ప్రజలకు, వినోద విశ్రాంతి సౌకర్యాలు కల్పించటం-యీ మొదలైన దుర్గుణాలవల్ల వ్యభిచారాన్ని చాలావరకు తొలగించవచ్చునని శ్రీమతి ఆల్వా చెప్పారు.

జానపద నృత్యంలో బీహార్‌కుప్రథమ బహుమతి

న్యూఢిల్లీ, జనవరి 31: యిక్కడ రిపబ్లిక్ దినోత్సవాలలో ఏర్పాటు చేసిన జానపద నృత్యంలో బీహార్ జట్టుకు ప్రథమ బహుమతి వచ్చింది. ఈ బహుమతి బీహార్ కుదాటడం ఇది రెండవ సారి. ఈ నృత్యం పోటీలో ఇరవై ప్రాంతాల నుండి వచ్చిన జట్లు పాల్గొన్నాయి. ఈ బహుమతి శ్రీ సెహ్రూ ఇచ్చారు. ఉత్తరప్రదేశ్, పంజాబ్, మధ్యప్రదేశ్, పాండుచేరీనుండి వచ్చిన జట్లకు బండికప్పులు ఇచ్చారు. నాగ జట్టుకు ప్రత్యేక కప్పు ఇచ్చారు.

ఈ ఉత్సవాలు నేటితో ముగిసాయి. సుమారు పదిలేలమంది ప్రజలు ఈ నృత్యాలు చూసేందుకు వచ్చారు. ఈ రోజు జరిగిన రెండు గంటల నృత్య ప్రదర్శనలోను కేరళ, బొంబాయి, ఉత్తరప్రదేశ్, అస్సాం, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, హిమాచలప్రదేశ్, మణిపూర్, బీహార్, రాజస్థాన్ జట్లు పాల్గొన్నాయి.

ఖమ్మం మెట్టులో మంచినీటికొరత

ఖమ్మంమెట్టు, జనవరి 29: ఈ పట్టణంలోని కొన్ని పేటలలో మంచినీటి పరఫరా సౌకర్యాలు చాలా అసంతృప్తికరంగా ఉన్నాయనీ, రాత్రి గం 8½ ల నుంచీ తెల్లవారుజామున గం 5 ల వరకూ పంపులకు నీరు వదులుతున్నందువల్ల పౌరులు ఇబ్బంది పడవలసివస్తోందనీ కాంగ్రెసు కార్యకర్త శ్రీ జి. సత్యం తెల్పారు. (స్వ. వి.)

ఇప్పుడు ప్రదర్శింపబడుతున్నది:
ము డ్రా క్కులో
సన్ & సెలెక్ట్
* ఎన్. టి. రామారావు * నాగేశ్వరరావు * ఎస్. వి. రంగారావు * రేలంగి * సావిత్రి నటించిన
విజయా వారి
"మాయాబజార్"
తెలుగు

కరువుబ్బరము, కరువు నొప్పికి "గెస్టోఫిల్"

కరువులోని విషవాయువులు, అజీర్ణము, పిత్త ప్రకోపము, నొప్పి, ఉబ్బసంవల్ల తీపి రాడకపోవడం, కరువుబ్బరం, రొమ్తునొప్పి, భుజించిన తర్వాత వెలువనవలె కరువు వూదడం, ఆహారంమీద అపాతము, విరేచనబద్ధకం, మొదలైన నవాటికి "గెస్టోఫిల్" అత్యవసరమైనది.

1. బొంబై, దాదర్‌లోని శ్రీ వసంత్ కాశీనాథ్ దేశ్‌పాండే వ్రాసింది: "నేను కరువుబ్బరం, పిత్తం, విరేచన బద్ధకంతో బాధపడుతుండే వాణ్ణి. 'గెస్టోఫిల్' తీసుకోవడంవల్ల నయమైనవి.

2. నాసిక్, యాద్లాలో, శ్రీ కృష్ణవాసుదేవ్ వ్రాసినది: కరువుబ్బరంవల్ల, కరువులో అమితంగా నొప్పి వుట్టేది. అన్నం మీద హితవులేకుండా పోయింది. 'గెస్టోఫిల్' తీసుకున్న తర్వాత హాయిగా వున్నాను.

3. పూనా నుంచి శ్రీ మోదక్ వ్రాసినది: కరువుబ్బరం వల్ల ఏవని చేసుకోలేకపోయేవాణ్ణి. కరువులో బరువుగా వుండేది. 3 సీసాలు గెస్టోఫిల్ తీసుకున్న తరువాత బాధ తగ్గింది

4. నాగపూర్ నుంచి, శ్రీ విష్ణు శ్రీధర్ వైద్య, ఈ విధంగా వ్రాశారు: కరువుబ్బరంచేత అనేక రోజులు ఆకలే వుట్టేది కాదు. ఒకనెల 'గెస్టోఫిల్' సేవించాను. ఇంతవరకు అజీర్ణ మన్నమాటే లేదు.

50 మాత్రలు రు. 3/-లు 100 మాత్రలు రు. 5/-లు పోస్టేజి ఆదనం.
జాబులు ఇంగ్లీషులోనే వ్రాయండి. ప్రతిచోట ఏజెంట్లు కావలెను,
200 మాత్రలకు పోస్టేజి ఉచితం.
MADHUSUDHAN & COMPANY
Post Box No. 91, JAMNAGAR (Sourashtra).



Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.